నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com ఎడిటర్: బైస దేవదాస్ సెల్:9000065433 E-mail:netinijam93@gmail.com

హైదరాబాద్ శనివారం 21-11-2026 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93 • Postal No.HQ/SD/258/2024-2026. Posting at BPC-IV, Patrika channel, Nampally, Hyderabad-500 001. సంపుటి:33 సంచిక:98 పేజీలు:6 వెల: రూ.1/-

నేటి కందం-నేటికి అందం

మేలొసగెడి పూనికతో
చాలగ తెలగాణ బడుగు జనులను గావన్
నాలుగు లక్షల యరువది
వేలకు పైచిలుకు క్రొత్త పెన్షను లిచ్చెన్ !!

(తెలంగాణా లో అర్హులైన నాలుగు లక్షల అరవై వేల పై చిలుకు పెన్షన్లు క్రొత్తగా ప్రభుత్వం మంజూరు చేసింది.)


-రాధశ్రీ
సెల్:9494481210



చురక

విమర్శ ప్రతివిమర్శ
విరామం ఉండదా
అవినీతి రాజకీయ
ఆలోచన ఎండదా.
అటూ ఇటూ సభల్లో
అన్నిట్లో అదే నిండా
ప్రజల మైండ్ డైవర్షనే
ప్రతీ పార్టీ ఎజెండా

-వేల్పుల నారాయణ
9440433475



మహిళలను అవమానిస్తే సహించేది లేదు..

- బీఆర్ఎస్ నేతలపై మంత్రి సీతక్క ఆగ్రహం



నిజామాబాద్, నవంబరు 20: ముప్కాల్‌లో నిర్వహించిన సమావేశంలో మంత్రి సీతక్క బీఆర్ఎస్ నేతలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తాను మంత్రిగా ఉండటాన్ని బీఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని, అందుకే తనను లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. తన వెంట పడుతూ వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను కాళ్లు మొక్కించుకునే సంస్కృతికి చెందిన వ్యక్తిని కాదని, ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ కాళ్లు మొక్కించుకునే వారిని తరిమికొట్టే సంస్కృతి తనదని ఘాటుగా వ్యాఖ్యానించారు. కరోనా వంటి కష్టకాలంలో సైతం తాను ప్రజల మధ్యే ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశానని గుర్తుచేశారు. ఆ సమయంలో కూడా కొందరు తన సేవలను గుర్తించకుండా హేళన చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల కోసం కష్టపడిన తనపై నేడు రాజకీయ విమర్శలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి చేసిన 'సిగ్గుండాలి' అనే వ్యాఖ్యలపై మంత్రి సీతక్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలను కించపరిచేలా మాట్లాడటం ఏ విధమైన రాజకీయ సంస్కారమని ప్రశ్నించారు. మహిళలను అవమానించే వారి వెంట పడి కొట్టిన చరిత్ర తనదని, మహిళల ఆత్మగౌరవం విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. మహిళలను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, రాజకీయాల్లో విమర్శలు ఉండవచ్చు కానీ వ్యక్తిగతంగా మహిళలను అవమానించే స్థాయికి దిగజారడం సరికాదని హితవు పలికారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తరచూ చెప్పే సంస్కారం ఇదేనా? అంటూ బీఆర్ఎస్ నాయకత్వాన్ని నిలదీశారు. మహిళల గౌరవం, ఆత్మగౌరవం గురించి మాట్లాడే సమయంలో రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాలని సూచించారు. ముప్కాల్ వేదికగా సీతక్క చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

శతవసంతాల చుక్కా రామయ్యకు సీఎం రేవంత్ శుభాకాంక్షలు!

విద్యా రంగానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం
స్వాతంత్ర్య, తెలంగాణ ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించారని ప్రశంస
ఆయన ఆలోచనలు, సూచనలతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని వెల్లడి



హైదరాబాద్, నవంబర్ 20: ప్రముఖ విద్యావేత్త చుక్కా రామయ్య శతవసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ఆయన నివాసానికి వెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. విద్యా రంగానికి విశేష సేవలందించిన రామయ్యను ముఖ్యమంత్రి ఘనంగా అభినందించారు. ఆయన పుట్టినరోజు తెలంగాణ ప్రజలకు, విద్యా వ్యవస్థకు గొప్ప పర్వదినమని పేర్కొన్నారు.

స్వాతంత్ర్య ఉద్యమంతోపాటు తెలంగాణ ఉద్యమంలోనూ చుక్కా రామయ్య క్రియాశీలక పాత్ర పోషించారని సీఎం కొనియాడారు. ఐఐటీ విద్యను ప్రజలకు, విద్యార్థులకు చేరువ చేసిన గొప్ప విద్యావేత్తగా ఆయన సేవలను గుర్తుచేశారు. విద్యావేత్తగా మాత్రమే కాకుండా శాసనమండలి సభ్యుడిగా కూడా ఈ ప్రాంత అభివృద్ధికి తనదైన ముద్ర వేశారని ప్రశంసించారు.

చుక్కా రామయ్య, ప్రొఫెసర్ నాగేశ్వర్ వంటి ప్రముఖులతో కలిసి పనిచేసిన అనుభవాన్ని తాను గొప్పగా భావిస్తానని ముఖ్యమంత్రి చెప్పారు. వారితో కలిసి పనిచేయడం తన అదృష్టంగా పేర్కొన్నారు. శాసనమండలిలో సామాజిక, ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు రావ డమే కాకుండా, వాటి పరిష్కార మార్గాలను కూడా రామయ్య సూచించేవారని గుర్తుచేశారు.

డిగ్రీ కళాశాల ఏర్పాటు కోసం కృషి

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో డిగ్రీ కళాశాల లేదన్న విషయాన్ని చుక్కా రామయ్య శాసనమండలిలో ప్రస్తావించే వరకు చాలామందికి తెలియదని సీఎం అన్నారు.

ఆయన ఈ అంశాన్ని సభ దృష్టికి తీసుకెళ్లిన తర్వాత ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని వివరించారు. ప్రజా సమస్యలపై ఆయనకు ఉన్న అవగాహన, వాటి పరిష్కారం కోసం చూపే చొరవకు ఇది నిదర్శనమని పేర్కొన్నారు.

చుక్కా రామయ్య వంటి వ్యక్తులు కాలానికి, రాజకీయాలకు అతీతులని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఆయన ఆయురారోగ్యాలతో జీవిస్తూ భవిష్యత్ తరాలకు స్ఫూర్తినివ్వాలని ఆకాంక్షించారు. రామయ్య ఆలోచనలు, సూచనలు, సలహాలను పరిగణనలోకి తీసుకుంటూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జస్టిస్ సుదర్శన్‌రెడ్డి, ప్రొఫెసర్ హరగోపాల్, సీనియర్ జర్నలిస్టు రామచంద్రమూర్తి తదితరులు పాల్గొని చుక్కా రామయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

అపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారి భారత్‌కు పాక్ మంత్రి..

మూడేళ్ల తర్వాత తొలిసారి భారత పర్యటనకు పాకిస్థాన్ కేంద్ర మంత్రి
ఎస్సీవో సమావేశంలో పాల్గొనేందుకే ఢిల్లీకి ముసాదిక్ మాలిక్
తాజ్‌మహల్, నిజాముద్దీన్ దర్గాల సందర్శనకు కేంద్రం అనుమతి నిరాకరణ
పాక్ మంత్రిని ఆహ్వానించడంపై కాంగ్రెస్ అభ్యంతరం

న్యూ ఢిల్లీ, నవంబర్ 20: ఆ తర్వాత భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ పరిణామాల నేపథ్యంలో భారత్-పాకిస్థాన్ మధ్య సంబంధాలు ఉద్రిక్తంగా కొనసాగుతున్న వేళ.. పాకిస్థాన్ కేంద్ర మంత్రి ముసాదిక్ మాలిక్ భారత పర్యటనకు రావడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. షాంఘై సహకార సంస్థ (ఎస్సీవో) నాగరికతల సంభాషణల వేదిక సమావేశంలో పాల్గొనేందుకు పాక్ మంత్రి శుక్రవారం న్యూఢిల్లీకి చేరుకున్నారు.

2023లో గోవాలో జరిగిన ఎస్సీవో సమావేశానికి అప్పటి పాక్ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో జర్దారీ హాజరైన తర్వాత.. మూడేళ్ల విరామంతో పాకిస్థాన్ కేంద్ర మంత్రి భారత్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. ఆపరేషన్ సిందూర్ అనంతరం పాక్ నుంచి భారత్‌కు వచ్చిన తొలి నాయకుడిగానూ ముసాదిక్ మాలిక్ నిలిచారు. ఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్ చార్జ్ డి అఫైర్స్ సాద్ వారైచ్ ఆయనకు స్వాగతం పలికారు.

ఎస్సీవో సమావేశానికే పర్యటన పరిమితం..

ఢిల్లీలోని చారిత్రక పురానా ఖిల్లాలో నవంబర్ 20 నుంచి 22 వరకు తొలి ఎస్సీవో నాగరికతల సంభాషణల వేదిక సమావేశం జరుగుతోంది. ఇందులోని వివిధ అంశాలపై నిర్వహించే చర్చల్లో ముసాదిక్ మాలిక్ పాల్గొననున్నారు. అయితే, ఈ సమావేశం మినహా ఇతర ప్రాంతాల్లో పర్యటించేందుకు ఆయనకు అనుమతి లేదని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఆగ్రాలోని తాజ్‌మహల్, ఢిల్లీలోని నిజాముద్దీన్ దర్గాను సందర్శించాలని మాలిక్ కోరినప్పటికీ కేంద్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించినట్లు తెలిపింది. భారత్‌లో ఉన్నంతకాలం ఎస్సీవో కార్యక్రమాలకు మాత్రమే హాజరుకావాలని, ఇతర ప్రాంతాల్లో ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించరాదని స్పష్టం చేసినట్లు పేర్కొంది.


పాక్ మంత్రికి ఆహ్వానంపై కాంగ్రెస్ అభ్యంతరం..

ఎస్సీవో సమావేశానికి పాకిస్థాన్ మంత్రిని ఆహ్వానించడంపై కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. పహల్గాం ఉగ్రదాడి బాధిత కుటుంబాల గాయాలపై కారం చల్లినట్లుగా కేంద్రం వ్యవహరిస్తోందని కాంగ్రెస్ అధికార ప్రతినిధి సుప్రియా శ్రినాతే విమర్శించారు. పాకిస్థాన్‌తో వ్యవహరించే విషయంలో కేంద్రం తరచూ తన వైఖరిని మార్చుకుంటోందని ఆరోపించారు. ఒకవైపు పాక్‌తో చర్చలు, మరోవైపు ఆపరేషన్ సిందూర్‌ను నిలిపివేయడం, ఇప్పుడు అదే దేశ ప్రతినిధులను భారత్‌కు ఆహ్వానించడం వెనుక ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉద్దేశమేమిటని ప్రశ్నించారు.

పహల్గాం దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాల బాధ ఇంకా తగ్గకముందే పాకిస్థాన్ మంత్రికి స్వాగతం పలకడం సరికాదని ఆమె అన్నారు. భారత్‌కు వ్యతిరేకంగా గతంలో తీవ్ర వ్యాఖ్యలు చేసిన వ్యక్తికి ఇప్పుడు కేంద్రం ఆహ్వానం పలుకుతోందని విమర్శించారు. పాకిస్థాన్ ఉగ్రవాదానికి మద్దతు ఇవ్వడం ఆపనంతవరకు ఆ దేశంతో చర్చలు జరపకూడదన్న రాహుల్ గాంధీ వైఖరిని కేంద్రం కూడా అనుసరించాలని డిమాండ్ చేశారు.జమ్మూకశ్మీర్ కాంగ్రెస్ అధ్యక్షుడు తారిఖ్ హమీద్ కర్రా కూడా కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ఉగ్రవాదం, భారత్-పాక్ చర్చలు, అంతర్జాతీయ ఒప్పందాల విషయంలో బీజేపీ ద్వంద్వ వైఖరి ప్రదర్శిస్తోందని ఆరోపించారు. సింధు జల ఒప్పందాన్ని భారత్ నిలిపివేసినప్పుడు తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేసిన పాకిస్థాన్ ప్రతినిధులనే ఇప్పుడు సమావేశానికి ఆహ్వానించడం ఈ వైఖరికి మరో ఉదాహరణ అని వ్యాఖ్యానించారు. గతంలో ప్రధానమంత్రి మోదీ పాకిస్థాన్‌కు వెళ్లిన విషయాన్ని కూడా ఆయన ప్రస్తావించారు.

ఎస్సీవోలో సభ్యత్వం ఉన్న అన్ని దేశాలకు సంప్రదాయ ప్రకారం సమావేశానికి ఆహ్వానాలు పంపినట్లు భారత ప్రభుత్వం అక్టోబర్ 28న ప్రకటించింది. ఇందులో పాకిస్థాన్ కూడా ఉంది. అనంతరం ముసాదిక్ మాలిక్ తమ దేశం తరఫున హాజరవుతారని పాక్ విదేశాంగ శాఖ ధ్రువీకరించింది. పరస్పర గౌరవం ప్రాతిపదికన నాగరికతల మధ్య సంభాషణలను ప్రోత్సహించడం, ప్రజల మధ్య సంబంధాలను బలోపేతం చేయడం తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొంది. ఎస్సీవో వేదిక ద్వారా సభ్య దేశాల మధ్య సాంస్కృతిక అవగాహన పెహల్గాం దాడి తర్వాత ఉద్రిక్తతలు..2025 ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడికి ప్రతిస్పందనగా భారత్ మే 7న ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుని దాడులు నిర్వహించింది. ఇరు దేశాల మధ్య సైనిక ఉద్రిక్తతలు నాలుగు రోజులపాటు కొనసాగాయి.

శ్రీరంగం శ్రీ రంగనాథస్వామివారికి టీటీడీ ఈవో పట్టువస్త్రాల సమర్పణ



తిరుపతి, నవంబర్ 20:తమిళనాడు రాష్ట్రంలోని ప్రముఖ వైష్ణవ దివ్యక్షేత్రం శ్రీరంగంలోని శ్రీ రంగనాథస్వామి వారికి శుక్రవారం టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర సంప్ర దాయబద్ధంగా పట్టు వస్త్రాలు సమర్పిం చారు. ఈ సందర్భంగా శ్రీరంగం ఆలయానికి చేరుకున్న టీటీడీ ఈవోకు ఆలయ జాయింట్ కమిష నర్ ప్రకాష్, ప్రధానా ర్చకులు సంప్రదా యబద్ధ ంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయ మర్యా దలతో ఊరేగింపుగా స్వామివారి సన్నిధికి తీసుకెళ్లి పట్టువస్త్రాలు సమర్పిం చారు.

స్వామివారి దర్శనం అనంతరం ఆలయ అధికారులు ఈవోకు తీర్థప్రసాదాలు అంద ంజేశా రు. తమిళ కార్తీక ఏకాదశిని పురస్కరించుకుని 2006 నుంచి టీటీడీ ప్రతి ఏటా శ్రీరంగం శ్రీ రంగనా థస్వామివారికి పట్టువస్త్రాలు నమర్పిస్తోంది. ప్రాచీన శ్రీవైష్ణవ దివ్యక్షేత్రాలతో ఆధ్యాత్మిక అనుబంధాన్ని మరింత బలోపేతం చేస్తూ ఈ నంప్రదాయాన్ని కొనసాగిస్తోంది. అదేవిధంగా, తిరుమల శ్రీవారి ఆలయంలో ఆణివార ఆస్థానం సందర్భంగా శ్రీరంగం ఆలయం నుంచి కూడా ప్రతి ఏటా శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పిం చడం ఆనవాయితీగా వస్తోంది.

సాగర్ నీటి వనరుల పరిరక్షణ, ప్రాజెక్టు భద్రతపై రిటైర్డ్ ఇంజనీర్ల బృందం పరిశీలన

నల్గొండ, నవంబర్ 20: విజయపురి సౌత్ పరిధిలోని నాగార్జునసాగర్ బ్యాక్ వాటర్‌లో జరుగుతున్న నిర్మాణ పనులను రిటైర్డ్ ఇంజనీర్ల సంఘం కన్వీనర్ శ్యాం ప్రసాద్‌రెడ్డి బృందం శుక్రవారం పరిశీలించింది. జలాశయ నిబంధనలకు విరుద్ధంగా ఇంటెక్ వెల్ సంపు నిర్మాణ పనులు జరుగుతున్నాయంటూ ఆరోపణలు వెల్లువెత్తిన నేపథ్యంలో రైట్ బ్యాంక్ లో బ్యాక్‌వాటర్ ప్రాంతంలో కొనసాగుతున్న నిర్మాణ పనుల తీరును వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టేందుకు అనుమతులు ఎలా వచ్చాయనే అంశంపై ఆరా తీశారు. ఇంటెక్ వెల్ సంపు నిర్మాణంతో నాగార్జునసాగర్ జలాశయ భద్రతకు ఏమైనా ముప్పు ఉందా అనే కోణంలోనూ పరిశీలన చేశారు. నీటి వనరుల పరిరక్షణ, ప్రాజెక్టు భద్రతకు సంబంధించిన పలు అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, నిర్మాణ పనులకు సంబంధించి అధికారులు అనుసరి స్తున్న విధానంపై శ్యాం ప్రసాద్‌రెడ్డి ఆరా తీశారు.

జలాశయ పరిధిలో నిర్మాణాలకు సంబంది ంచి ఉన్న నిబంధ నలు, అనుమతులపై అధికారులను ప్రశ్నించారు. ప్రాజెక్టు భద్రతకు విఘాతం కలిగించేలా ఎలాంటి నిర్మాణాలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవా లన్నారు. నీటి వనరుల పరిరక్షణతో పాటు జలాశయ భద్రతను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఇంటెక్ వెల్ సంపు నిర్మాణానికి సంబంధించిన పూర్తి వివరాలు, అనుమతులు, నిబంధనలపై మరింత స్పష్టత రావాల్సి ఉందని అభిప్రాయపడ్డారు.



టెలివిజన్ : సామాన్య కుటుంబ ఆత్మీయ నేస్తం

(21 నవంబర్ "ప్రపంచ టెలివిజన్ దినోత్సవం" సందర్భంగా)

21వ శతాబ్దంలో టెలివిజన్ (టివీ) ప్రయోజనం ఏమైనా ఉన్నదా ? డిజిటల్ యుగపు టివీ ద్వారా దృశ్య శ్రవణ సమాచార వితరణ, కేబుల్ ప్రసారాల వడ్డింపు మాత్రమే కాకుండా మల్టీమీడియా పాత్ర, వీడియో, మ్యూజిక్, ఇంటర్నెట్ అనుసంధాన ప్రయోజనాలు అనేకం కలిగి ఉంటున్నది. సామాన్య మానవుడి వినోద, విజ్ఞాన, వార్తా ప్రసారాల వేదికగా ప్రతి ఇంట్లో కనీస అవసరంగా మారింది టెలివిజన్ బాక్స్. టివీని విచక్షణారహితంగా వాడితే వ్యక్తి పతనానికి కూడా కారణం అవుతున్నది. భారత్‌లో దాదాపు 350 మిలియన్ల కుటుంబాలు ఉండగా, అందులో 230 మిలియన్ల కుటుంబాలు (70 శాతం కుటుంబాలు) టెలివిజన్ ప్రసారాలు చూడడం జరుగుతుంది. టివీ ప్రయోజనాలను గుర్తించిన ఐరాస ప్రతి ఏట 21 నవంబర్ రోజు "ప్రపంచ టెలివిజన్ దినోత్సవం (వరల్డ్ టివీ డే)" పాటించడం కొనసాగుతున్నది. ప్రపంచ టివీ దినం లక్ష్యాలుగా "అత్యంత నమ్మకమైనా నేస్తం – సమాచారం, సాధికారత, అనుసంధానం – ఆలోచనాత్మకంగా చూడండి – జాగ్రత్తగా పంచుకొంది" అను అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు.

టివీ విస్తృత ప్రయోజనాలు:

ప్రజలను ప్రభావితం చేస్తూ విభిన్న సమస్యలను ప్రదర్శించడంలో టివీ ప్రధాన భూమికను పోషిస్తున్నది. టివీ ప్రసారాలు వివిధ సంస్కృతులను ఏకం చేయడం, ప్రపంచ వార్తలను క్షణాల్లో మన ఇంటికి చేర్చడం, విద్య బోధన, వినోదాల వడ్డింపు, సమాచారాన్ని చేరవేయడం, ప్రజలను అనుసంధానం చేయడం, మీడియా లిటరసీ, సామాజిక అభివృద్ధి, బ్రేకింగ్ న్యూస్ రూపంలో తాజా వార్తలను అందించడం, సాంస్కృతిక వినిమయం, ఆర్థిక ప్రగతికి బాటలు వేయడం, సాంస్కృతిక వికాసం, క్రీడల వృద్ధి, వినూత్న ప్రయోగాల క్షేత్రం లాంటి బహుళ ప్రయోజనాలను కలిగి ఉంటుంది. టివీ ఆవిష్కరణలో ప్రధాన భాగంగా జాన్ లోగీ బైర్డ్, ఫిలో ఫెన్స్‌వర్త్ కృషి మరువలేనిది. అత్యంత శక్తివంతమైన మాధ్యమంగా టివీ నేడు ప్రజల విశ్వాసాన్ని చూరగొన్నది.

యువతకు ప్రేరణ అందించడం, పలు అంశాల్లో అవగాహన కల్పించడం, ప్రపంచ దర్శనానికి కిటికీ వలె టివీ నిలుస్తున్నది.

సమాజాన్ని సమస్యల పరచడంతో పాటు సమాజ అద్దంగా టివీ నిలువెత్తు రూపం నిలుస్తున్నది. ప్రజాభిప్రాయాన్ని సమీకరించడం, సాంస్కృతిక వైవిధ్యాలను ప్రోత్సహించడం, దేశాల మధ్య సంబంధాలను పెంపొందించడం, పేదరిక నిర్మూలన లాంటి బహుళ ప్రయోజనాలు కలిగిన టివీ లేని ఇళ్లు లేదని అవగతం అవుతున్నది.



-మధుపాళీ
9949700037

రహదారి భద్రత, నిర్మాణ నాణ్యత, సుస్థిర సాంకేతికతలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి: కేంద్ర మంత్రి శ్రీ నితిన్ గడ్కరీ

న్యూ ఢిల్లీ, నవంబర్ 20: కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి శ్రీ నితిన్ గడ్కరీ నేడు తెలంగాణలోని హైదరాబాద్‌లో జరిగిన భారత రహదారుల కాంగ్రెస్ (ఎఖీఅ) 85వ వార్షిక సమావేశంలో ప్రసంగించారు. దేశంలోని రహదారుల మౌలిక సదుపాయాల నాణ్యత, భద్రత, మన్నిక, సుస్థిరతను మెరుగుపరిచేందుకు ఇంజినీర్లు, కాంట్రాక్టర్లు, కన్సల్టెంట్లు, విధాన నిర్ణేతలు సమష్టిగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి, తెలంగాణ రోడ్లు, భవనాల శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎఖీఅ అధ్యక్షుడు శ్రీ ఎల్.కె. పాధీ, రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ డైరెక్టర్ జనరల్ (రోడ్డు అభివృద్ధి), ప్రత్యేక కార్యదర్శి శ్రీ సుదీవ్ చౌధరి, భారత రహదారుల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ రాహుల్ గుప్తా తదితర ప్రముఖులు, సీనియర్ ప్రభుత్వ అధికారులు, ఇంజినీర్లు, పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

దేశంలోని జాతీయ రహదారుల నెట్‌వర్క్ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్న ఇంజినీర్లు, కాంట్రాక్టర్లు, అధికారులను అభినందించిన శ్రీ గడ్కరీ, వారి అంకితభావం, సాంకేతిక నైపుణ్యాన్ని ప్రశంసించారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణమైన మౌలిక సదుపాయాల కల్పనకు పరిజ్ఞానాన్ని నిరంతరం నవీకరించుకోవడం, పరిశోధన, ఆవిష్కరణలు, అంతర్జాతీయ ఉత్తమ విధానాలను అనుసరించడం ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు.

రహదారుల రంగంలో సాంకేతిక ప్రమాణాల రూపకల్పనలో భారత రహదారుల కాంగ్రెస్ (ఎఖీఅ) పోషిస్తున్న పాత్రను ప్రస్తావించిన మంత్రి, దేశంలో రహదారుల మౌలిక సదుపాయాల అభివృద్ధికి మార్గనిర్దేశం చేసే అనేక సాంకేతిక నియమావళులు, మార్గదర్శకాలు, మాన్యువళ్లు, ప్రచురణలను ఎఖీఅ రూపొందించిందని తెలిపారు. మారుతున్న ప్రపంచ పరిణామాలకు అనుగుణంగా భారతీయ ప్రమాణాలను తీర్చిదిద్దేందుకు అంతర్జాతీయ సహకారాన్ని బలోపేతం చేయడంతో పాటు పరిజ్ఞానం, సాంకేతికత, విజయవంతమైన విధానాల పరస్పర మార్పిడిని మరింత ప్రోత్సహించాలని ఆయన కోరారు.

రహదారుల నిర్మాణంలో నాణ్యత, భద్రత, మన్నికకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి స్పష్టం చేశారు. కాంట్రాక్టర్లు, కన్సల్టెంట్లు, ఇంజినీర్లలో జవాబుదారీతనాన్ని మరింత పెంచాలని, నిర్మాణ నాణ్యతలో ఎలాంటి రాజీకి పాల్పడినా తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. జాతీయ రహదారుల ప్రాజెక్టుల అమలు పారదర్శకంగా, నిర్ణీత కాలపరిమితిలో, ఫలితాల ఆధారంగా జరగాలని ఆయన సూచించారు.

వివరణాత్మక ప్రాజెక్టు నివేదికల (ఆఖఖీబ) నాణ్యతను మెరుగుపరచడం, సాంకేతిక పర్యవేక్షణను బలోపేతం చేయడం, రహదారి భద్రతా తనిఖీలను సమర్థవంతంగా అమలు చేయడం అవసరమని శ్రీ గడ్కరీ పేర్కొన్నారు. ప్రమాదాలకు ఆస్కారమున్న ప్రాంతాలను గుర్తించి, సరైన ప్రణాళిక, మెరుగైన కూడళ్ల రూపకల్పనతో పాటు అవసరమైన చోట్ల ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌ల నిర్మాణం ద్వారా వాటిని నరిదిద్దాలని ఇంజినీర్లకు సూచించారు.

మానవ ప్రాణాల పరిరక్షణ ప్రాముఖ్యతను నొక్కిచెప్పిన ఆయన, మెరుగైన ఇంజినీరింగ్, రూపకల్పన ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, ప్రమాదాలకు కారణమయ్యే బ్లాక్ స్పాట్‌లను పూర్తిగా తొలగించడం కోసం సమష్టి నిబద్ధతతో కృషి చేయాలని పిలుపునిచ్చారు.

నిర్మాణ వ్యయాన్ని తగ్గిస్తూనే నాణ్యతను మెరుగుపరిచేందుకు వినూత్న, ప్రత్యామ్నాయ నిర్మాణ సామగ్రి వినియోగాన్ని మరింత పెంచాలని మంత్రి సూచించారు. సాంకేతికంగా అనుకూలమైన చోట్ల ప్లాస్టిక్ వ్యర్థాలు, వినియోగించిన టైర్లు, స్టీల్ స్లాగ్, మున్సిపల్ ఘన వ్యర్థాలు, వ్యవసాయ అవశేషాలను రహదారుల నిర్మాణంలో ఉపయోగించే అవకాశాలను ఆయన వివరించారు.

వరి గడ్డితో తయారుచేసిన బయో-బిటుమెన్ వినియోగాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. ప్రత్యామ్నాయ నిర్మాణ సామగ్రిపై పరిశోధనలు, క్షేత్రస్థాయి అనువర్తనాలు సుస్థిర జాతీయ రహదారుల నిర్మాణాన్ని ప్రోత్సహించడంతో పాటు సంప్రదాయ వనరులపై ఆధారపడటాన్ని తగ్గించగలవని పేర్కొన్నారు.

నిర్మాణ పరికరాల్లో విద్యుత్, ఇథనాల్, బయోడీజిల్, అజొఉ, ఒజొఉ, హైడ్రోజన్ ఆధారిత సాంకేతికతలతో సహా ప్రత్యామ్నాయ ఇంధనాలు, జీవ ఇంధనాల వినియోగాన్ని విస్తృతం చేయాలని మంత్రి ప్రోత్సహించారు. ఇవి కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు దిగుమతి చేసుకునే శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గిస్తాయని, వ్యవసాయ ఉత్పత్తులను ఇంధన రంగం వైపు మళ్లించడం ద్వారా రైతులకు అదనపు అవకాశాలను కల్పిస్తాయని ఆయన వివరించారు.

పెరుగుతున్న నీటి కొరతను దృష్టిలో ఉంచుకుని నిర్మాణ కార్యకలాపాల్లో శుద్ధి చేసిన మురుగునీటిని మరింతగా వినియోగించాలని శ్రీ గడ్కరీ సూచించారు. మౌలిక సదుపాయాల అభివృద్ధిలో మున్సిపల్ వ్యర్థాల రీసైక్లింగ్, అందుబాటులో ఉన్న వనరుల పునర్వినియోగం ప్రాధాన్యతను ఆయన వివరించారు. పర్యావరణ పరిరక్షణను బలోపేతం చేసేందుకు చెట్లను ఒకచోటు నుంచి మరోచోటుకు తరలించే విధానం జాతీయ రహదారుల వెంబడి మొక్కలు నాటడంపై పరిశోధనలను కూడా ప్రోత్సహించాలని ఆయన కోరారు.

నాణ్యమైన రహదారుల మౌలిక సదుపాయాలు అనుసంధానాన్ని మెరుగుపరచడం, ప్రయాణ సమయం, రవాణా వ్యయాలను తగ్గించడం ద్వారా వాణిజ్యం, పరిశ్రమలు, వ్యవసాయం, పర్యాటక రంగాలకు మద్దతునిస్తాయని మంత్రి పేర్కొన్నారు.

ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజనను ప్రస్తావిస్తూ, మార్కెట్లు, ఆర్థిక అవకాశాలకు మెరుగైన ప్రాప్యత కల్పించేందుకు అన్ని కాలాల్లోనూ ప్రయాణించగల రహదారుల నెట్‌వర్క్ ద్వారా గ్రామీణ ప్రాంతాలను అనుసంధానించడం ఎంతో ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు.

మౌలిక సదుపాయాల అభివృద్ధికి అవసరమైన నిధులను సమీకరించేందుకు ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యాలు (ఖఖఖ), ఇప్పటికే ఉన్న జాతీయ రహదారుల ఆస్తుల మానిటైజేషన్‌తో సహా వినూత్న ఆర్థిక వనరుల సమీకరణ విధానాలను అన్వేషించాలని ఆయన సూచించారు.

సాంకేతిక ప్రమాణాలు, వార్షిక దర్శకాలను రూపొందించడానికే పరిమితం కాకుండా, దేశవ్యాప్తంగా వాటిని సమర్థవంతంగా అమలు చేయడంపై కూడా భారత రహదారుల కాంగ్రెస్ దృష్టి సారించాలని శ్రీ గడ్కరీ కోరారు. రహదారుల రంగంలో ఎదురవుతున్న నూతన సవాళ్లను పరిష్కరించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, పరిశోధనా సంస్థలు, పరిశ్రమల భాగస్వాములు, ఇంజినీరింగ్ నిపుణుల మధ్య మరింత సమన్వయం అవసరమని ఆయన పేర్కొన్నారు.

భారతదేశంలో మరింత సురక్షితమైన, మన్నికైన, సుస్థిరమైన, సాంకేతికంగా అభివృద్ధి చెందిన రహదారుల మౌలిక సదుపాయాల కల్పనకు 85వ వార్షిక సమావేశంలో జరిగే చర్చలు దోహదపడతాయని మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు.

అవగాహన కార్యక్రమంలో భాగంగానే వాహన బీమా పునరుద్ధరణ ఎస్ఎంఎస్ అలర్ట్‌లు.. టోల్ ప్లాజాల వద్ద ఎలాంటి జరిమానాలు, పెనాల్టీలు ఉండవు: స్పష్టం చేసిన ఎన్‌హెచ్ఏఐ

న్యూఢిల్లీ, నవంబర్ 20: వాహన బీమా పునరుద్ధరణకు సంబంధించి ప్రస్తుతం కొంతమంది జాతీయ రహదారుల వినియోగదారులకు అందుతున్న ఎస్ఎంఎస్ నోటిఫికేషన్లు.. ప్రతిపాదిత ప్రజా అవగాహన కార్యక్రమం కోసం జరుగుతున్న పరీక్ష ప్రక్రియలో భాగమేనని భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ స్పష్టం చేస్తోంది.

ఈ కార్యక్రమం పూర్తిగా సమాచార, సలహా పూర్వకమైనదేనని ఎన్‌హెచ్ఏఐ వెల్లడిస్తోంది. ఈ అలర్ట్‌లకు సంబంధించి టోల్ ప్లాజాల వద్ద చలాన్లు జారీ చేయడం లేదా జరిమానాలు విధించడం వంటి నిబంధనలేవీ లేవు. టోల్ ప్లాజాల వద్ద జరిగే తనిఖీలు లేదా జరిమానా చర్యలతో ఈ ఎస్ఎంఎస్ వ్యవస్థకు సంబంధం లేదని వినియోగదారులకు సంస్థ హామీ ఇస్తోంది. వాహనదారులకు తమ మోటార్ బీమా పాలసీల గడువు ముగియబోయే తేదీల గురించి ముందస్తుగా తెలియజేయడం, నిరంతర బీమా రక్షణ ఉండేలా సకాలంలో పునరుద్ధరించుకునేలా ప్రోత్సహించడమే ఈ నోటిఫికేషన్ల ఉద్దేశం.

ముందస్తు రిమైండర్ల ద్వారా అవగాహన కల్పించి.. వాహన యజమానులు బాధ్య తాయుతంగా నడుచుకునేలా ప్రోత్సహించడం, చట్టబద్ధమైన రహదారి భద్రత నిబంధనలను పాటించేలా చూడడం ఎన్‌హెచ్ఏఐ లక్ష్యం. ఇలాంటి కార్యక్రమాల ద్వారా వినియోగదారుల్లో రహదారులపై క్రమశిక్షణను పెంపొందించడానికీ, విస్తృతమైన రహదారి భద్రతా వ్యవస్థను బలోపేతం చేయడానికి ఎన్‌హెచ్ఏఐ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంది.

అర్హులైన ప్రతి ఒక్కరూ ఇందిరమ్మ జీవిత బీమాను సద్వినియోగం చేసుకోవాలి



ఆదిలాబాద్, నవంబర్ 20:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలనే ఉద్దేశంతో ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించిందని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉట్నూర్ ఐటీడీఏ పీవో మంద మకరందు కోరారు. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మేజర్ గ్రామపంచాయతీలో పీవోతో పాటు ఉట్నూర్ సబ్ కలెక్టర్ ప్రణయ్‌కుమార్ కొయ్యడ, సర్పంచ్ అనిత శ్రీనివాస్ జాదవ్, ఉప సర్పంచ్ అఫ్రద్ బేగం అన్సారితో కలిసి అధికారికంగా పథకాన్ని ప్రారంభించారు.

ముందుగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బీమా పథకానికి సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. పథకం విధివిధానాలను అడిగి తెలుసుకుని, అర్హులైన వారి పేర్లను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్న తీరును పరిశీలించారు. అర్హులైన వారి వివరాలను పూర్తిస్థాయిలో సేకరించి నమోదు చేయాలని, పథకం విధివిధానాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని పీవో అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో ఉట్నూర్ సబ్ కలెక్టర్ ప్రణయ్‌కుమార్ కొయ్యడ, ఐటీడీఏ డీడీ అశోక్‌కుమార్ గౌడ్, ఉట్నూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అనిత శ్రీనివాస్ జాదవ్, ఉప సర్పంచ్ అఫ్రద్ బేగం అన్సారి, ఎంపీడీవో మహమ్మద్ రాయిస్ ఉల్లా, తహసీల్దార్ కోట్నాక్ రఘునాథ్‌రావు, ఉట్నూర్ ఈవో శంకర్, డేటా ఆపరేటర్లు, ఉద్యోగులు, వార్డు సభ్యులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

సినీ రూపకర్తలకు బాటలు: సీఎంఓటీ ద్వారా 57వ ఇఫీ వేదికకు 100 మంది యువ సృజనాత్మక ప్రతిభావంతులు

న్యూ ఢిల్లీ, నవంబర్ 20:తెరమీదకు వచ్చే ప్రతీ సినిమా వెనుక కథ, ధ్వని, దృశ్య రూపాన్ని తీర్చిదిద్దే సృజనాత్మక బృందం ఉంటుంది. ఈ ఉమ్మడి ప్రతిభ ప్రాముఖ్యతను గుర్తిస్తూ సమాచార, ప్రసార మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో నేషనల్ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎఫ్‌డీసీ) ద్వారా అమలవుతున్న క్రియేటివ్ మైండ్స్ ఆఫ్ టుమారో (సీఎంఓటీ) కార్యక్రమం... గోవాలో జరిగే 57వ భారత అంతర్జాతీయ చలన చిత్రోత్సవం (ఇఫీ)లో ఆరో ఎడిషన్‌తో దేశవ్యాప్తంగా 100 మంది యువ ప్రతిభావంతులను తీసుకువస్తోంది.

2026 బ్యాచ్‌లో 13 సినీ నిర్మాణ కళలకు చెందిన నిపుణులు న్నారు. వీరిలో దర్శకత్వం, నటన, సినిమాటోగ్రఫీ, ఎడిటింగ్, ఉప శీర్షికలు, కథా రచన, నేపథ్య గానం, సంగీత దర్శకత్వం, సౌండ్ రికార్డింగ్, కాస్ట్యూమ్ డిజైన్, కేశాలంకరణ, మేకప్, ఆర్ట్ డైరెక్షన్, యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్ (వీఎఫ్ఎక్స్), ఆగ్మెంటెడ్ రియాలిటీ (ఏఆర్), వర్చువల్ రియాలిటీ (వీఆర్), వాయిస్ ఓవర్, డబ్బింగ్ రంగాల వాళ్లు ఉన్నారు. వేర్వేరు సృజనాత్మక విభాగాల వారిని ఒకచోట చేర్చటం ద్వారా సినీ నిర్మాణ అనుభవంలో ఈ కార్యక్రమం పరస్పర సహకారానికి అత్యంత ప్రాధాన్యతనిస్తుంది.

సినీ విద్య, పరిశ్రమ ఆచరణ వంటి రెండు దృక్పథాలను మేళవించి ఎంపిక ప్రక్రియ చేపట్టారు. ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌టీఐఐ) అధ్యాపకులతో 13 మంది సభ్యుల సెలక్షన్ జ్యూరీ విభాగాల వారీగా వచ్చిన దరఖాస్తులను పరిశీలిస్తుంది. అనంతరం సినీ రంగంలో ప్రస్తుతమున్న 12 మంది నిపుణులతో కూడిన గ్రాండ్ జ్యూరీ తదుపరి దశను చేపట్టి పాల్గొనే వారిని గుర్తిస్తుంది. ప్రముఖ సినీ నిపుణులతో కూడిన అయిదుగురు సభ్యుల గ్రేట్ గ్రాండ్ జ్యూరీ సినీ రూపకల్పన ఛాలెంజ్, తుది పురస్కారాలను పరిశీలిస్తుంది.

48 గంటల ఫిల్మ్ మేకింగ్ ఛాలెంజ్ ఈ కార్యక్రమంలో కీలక భాగం. ఎన్ఎఫ్‌డీసీ సహకారంతో పూణెలోని ఎఫ్‌టీఐఐ సంస్థ దీన్ని నిర్వహిస్తుంది. వివిధ విభాగాల నుంచి పాల్గొనేవారు 48 గంటల సమయంలోనే లఘు చిత్రాలను రూపొందించాల్సి ఉంటుంది. నిపుణుల మార్గదర్శకత్వం, సంస్థల అండతో సినీ నిర్మాణ నియమాలతో బృందంగా కలిసి పనిచేసే అనుభవాన్ని ఇది అందిస్తుంది. పూర్తయిన చిత్రాలను ఇఫీలో ప్రత్యేకంగా ప్రదర్శిస్తారు. సినీ రంగ ప్రముఖులతో కూడిన జ్యూరీ వీటిని పరిశీలించి, వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన వారికి అవార్డులు అందిస్తుంది.

పాల్గొనే వారిని విస్తృత మీడియా, వినోద రంగంతో సీఎంఓటీ టాలెంట్ క్యాంప్ మరింతగా అనుసంధానిస్తుంది. ఇది ప్రొడక్షన్ హౌస్, స్టూడియోలు, మ్యూజిక్ లేబుల్స్, ఓటీటీ వేదికలు, ప్రసారం చేసేవారు, ఇతర పరిశ్రమల ప్రముఖులతో పాల్గొనేవారిని కలుపుతుంది. యువ సృజనాత్మకారులు సొంతంగా రచనలను ప్రదర్శించేందుకు, పరిశ్రమ ప్రతినిధులతో మాట్లాడేందుకు, వృత్తిపరమైన అవకాశాలను అన్వేషించేందుకు వీలుంటుంది.

సీఎంఓటీ 2021లో ప్రారంభమైనప్పటి నుంచి నూతన సృజనాత్మక నిపుణులను వీడియా, వినోద పరిశ్రమలతో కలిపే వేదికగా ఎదిగింది. అంతర్జాతీయ ప్రాజెక్ట్‌లో సీఎంఓటీ పూర్వ విద్యార్థులు పనిచేశారు. కేన్స్, బెర్లినేల్, టొరంటో అంతర్జాతీయ చలనచిత్రోత్సవం, అంతర్జాతీయ ఎమ్మీ అవార్డులు వంటి వేదికలు, ఉత్సవాల్లో గుర్తింపు పొందారు.

భారత సృజనాత్మక ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతున్న కొద్దీ, సినీ రూపకల్పనలోని వివిధ రంగాల్లో నైపుణ్యం గల, వినూత్నంగా ఆలోచించే నిపుణులను తీర్చిదిద్దటం కీలకంగా మారింది. నేర్చుకోవటం, ఆచరణాత్మక సహకారం, సినీ పరిశ్రమతో అనుసంధానం ద్వారా నూతనంగా ఎదుగుతున్న ప్రతిభావంతులు సృజనాత్మకతను వృత్తిపరమైన అవకాశాలుగా మార్చుకునేందుకు సీఎంఓటీ మార్గాలను రూపొందించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

గోవాకు చేరుకునే 100 మంది పాల్గొనేవారికి ఇఫీ కేవలం ప్రపంచ సినిమా ప్రదర్శన మాత్రమే కాదు? కలిసి పనిచేసేందుకు, నేర్చుకునేందుకు, భారత సినీ నిర్మాణ భవిష్యత్తును తీర్చిదిద్దే దిశగా తొలి అడుగులు వేసేందుకు లభించే అవకాశం.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం



ఆదిలాబాద్, నవంబర్ 20: రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా వధకాన్ని నద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో విజయ్‌కుమార్, స్పెషల్ ఆఫీసర్ ఆదిరెడ్డి, సొసైటీ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి సూచించారు. శుక్రవారం ఎల్కతుర్తి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్ మునిగడప లావణ్యతో కలిసి వారు వధకం నమోదు ప్రక్రియను ప్రారంభించారు. ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా వధకాన్ని ప్రవేశపెట్టిందని ఎంపీడీవో విజయ్‌కుమార్ తెలిపారు.

కుటుంబాన్ని పోషించే వ్యక్తి మరణించినట్లయితే ఆ కుటుంబానికి రూ. 5 లక్షల జీవిత బీమా అందిస్తారని చెప్పారు. ఇందుకు సంబంధించిన ప్రీమియం మొత్తాన్ని కూడా ప్రభుత్వమే చెల్లిస్తుందని వివరించారు. 18 నుంచి 59 సంవత్సరాల వయసున్న కుటుంబ సభ్యుల్లో ఒక్కరికి మాత్రమే ఈ బీమా వర్తిస్తుందని తెలిపారు. బీమా పొందే వ్యక్తి నామినీ పేరును తప్పనిసరిగా నవోదు చేయించుకోవాలని సూచించారు. మండలంలోని అర్హులైన ప్రతి కుటుంబం ఈ బీమా సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎంపీటీ రవి, గ్రామ కార్యదర్శి శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ రవేష్, గోడిశాల అర్జున్‌గౌడ్, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

ఏరో ఇండియా - 2027 కోసం మీడియా రిజిస్ట్రేషన్ ప్రారంభం

న్యూఢిల్లీ, నవంబర్ 20: ఏరో ఇండియా - 2027 ప్రదర్శనకు సంబంధించి మీడియా ప్రతినిధుల నమోదు ప్రక్రియ ప్రారంభమైంది. ఆసియాలో అతిపెద్ద వైమానిక ప్రదర్శన, ప్రపంచంలోని ప్రముఖ ఏరోస్పేస్ - రక్షణ రంగ ప్రదర్శనల్లో ఒకటైన ఈ 16వ ఎడిషన్.. 2027 ఫిబ్రవరి 8 నుంచి 12 వరకు కర్ణాటకలోని బెంగళూరు, యలహంక వైమానిక దళ విమానాశ్రయంలో జరగనుంది. ఈ కార్యక్రమాన్ని కవర్ చేయడానికి ఆసక్తి ఉన్న మీడియా ప్రతినిధులు వెబ్‌సైట్ ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ 2027 జనవరి 4వ తేదీతో ముగుస్తుంది.

రక్షణ మంత్రిత్వ శాఖకు చెందిన రక్షణ ఉత్పత్తుల విభాగం నిర్వహిస్తున్న 'ఏరో ఇండియా - 2027'.. ప్రముఖ ఏరోస్పేస్, రక్షణ రంగ సంస్థలు, విధాన నిర్ణేతలు, సాంకేతిక నిపుణులు, ఆవిష్కర్తలు, పారిశ్రామిక ప్రతినిధులు, రక్షణ సిబ్బందిని ఒకే వేదికపైకి తీసుకువచ్చే ప్రధాన అంతర్జాతీయ వేదికగా నిలవనుంది. అయిదు రోజుల పాటు జరగనున్న ఈ కార్యక్రమంలో విస్తృతమైన ప్రదర్శనలతోపాటు.. పారిశ్రామిక, ప్రభుత్వ-పారిశ్రామిక రంగాల మధ్య చర్చలు, సాంకేతిక ప్రదర్శనలు, వైజ్ఞానిక వినిమయానికి వీలు కల్పించే పలు వ్యాపార, వ్యూహాత్మక సమావేశాలను నిర్వహిస్తారు. అత్యాధునిక విమానయాన సాంకేతికతలు, సామర్థ్యాలను చాటేలా.. భారత వైమానిక దళం, ప్రదర్శనలో పాల్గొంటున్న అంతర్జాతీయ వైమానిక బృందాలు ప్రదర్శించే అద్భుతమైన విన్యాసాలు ఈ వేదికకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి.

'ఆత్మనిర్భర్ భారత్'పై దేశ నిబద్ధతను మరింత బలోపేతం చేయడమే కాకుండా.. ప్రపంచ ఏరోస్పేస్, రక్షణ రంగ సరఫరా వ్యవస్థలో ఒక విశ్వసనీయ భాగస్వామిగా భారత్ స్థానాన్ని ఈ 16వ ఏరో ఇండియా ప్రదర్శన నుస్థిరం చేస్తుందని భావిస్తున్నారు.

న్యూఢిల్లీ.. కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయంతో ఐఏఎఫ్ అవగాహన ఒప్పందం

న్యూఢిల్లీ, నవంబర్ 20:అగ్నివీర్ వాయు విభాగానికి యోగాభ్యాస శిక్షణ కోర్సు, ధ్రువపత్రాల ప్రదానానికి తోడ్పడే ఒక అవగాహన ఒప్పందాన్ని (ఎంఓయూ) న్యూఢిల్లీలోని కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయంతో భారతీయ వైమానిక దళం (ఐఏఎఫ్) కుదుర్చుకుంది.ఎంఓయూపై సంతకాల కార్యక్రమాన్ని వైమానిక దళం ప్రధానకేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎయిర్ ఆఫీసర్-ఇంచార్జి అధ్యక్షత వహించారు. అవగాహన ఒప్పంద పత్రంపై భారతీయ వైమానిక దళం పక్షాన ఎయిర్ స్టాఫ్ అసిస్టెంట్ చీఫ్ (విద్య)తో పాటు, కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం (సీఎస్‌యూ) తరఫున విశ్వవిద్యాలయ ఉప కులపతి సంతకాలు చేశారు.

విశ్వవిద్యాలయాలే కేంద్రంగా సమగ్ర జాతీయ క్రీడా వ్యవస్థను నిర్మించాలి: డాక్టర్ మన్సుఖ్ మాండవీయ



దేశవ్యాప్తంగా ఉన్న 13 క్రీడా విశ్వవిద్యాలయాలతో కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ న్యూఢిల్లీలో సమావేశం నిర్వహించారు.

క్రీడా విశ్వవిద్యాలయాల మధ్య సహకారాన్ని బలోపేతం చేయడం, నైపుణ్యాలు, వనరులను పరస్పరం పంచుకోవడం, దేశ క్రీడా విద్య, పరిశోధన, శిక్షణ, అంతర్జాతీయ పోటీతత్వాన్ని పెంపొందించేందుకు సమగ్ర వ్యవస్థను నిర్మించడంపై ఈ సమావేశంలో చర్చించారు.

కేంద్ర మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ మాట్లాడుతూ.. "క్రీడాకారులు, శిక్షకులు, శిక్షణ, పరిశోధన, పోటీలు, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు అన్నీ సమన్వయంతో అభివృద్ధి చెందేలా, మొత్తం క్రీడా వ్యవస్థకు కేంద్రాలుగా క్రీడా విశ్వవిద్యాలయాలను తీర్చిదిద్దాలన్నదిమా లక్ష్యం" అని పేర్కొన్నారు.

దేశానికి ప్రయోజనం చేకూరేలా ప్రతి విశ్వవిద్యాలయం నిర్దిష్ట క్రీడల్లో తనదైన నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకోవాలని క్రీడల మంత్రి ప్రోత్సహించారు. "ప్రతి విశ్వవిద్యాలయం ఒక నిర్దిష్ట క్రీడ, శిక్షణ, క్రీడా శాస్త్రం లేదా పరిశోధన వంటి రంగాల్లో ప్రత్యేక నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి. ఇది మొత్తం దేశానికి ప్రయోజనం చేకూరుస్తుంది" అని ఆయన అన్నారు.

విశ్వవిద్యాలయాలు తమకంటూ ప్రత్యేక నైపుణ్య రంగాలను అభివృద్ధి చేసుకోవాలని సూచిందోహదపడే వ్యవస్థలను రూపొందించాలని కూడా డాక్టర్ మాండవీయ విశ్వవిద్యాలయాలకు సూచించారు.

"క్రీడా శాస్త్రం, క్రీడా చట్టం, క్రీడా పర్యాటకం వంటి అభివృద్ధి చెందుతున్న రంగాల్లో ప్రత్యేక నైపుణ్యాలను పెంపొందించుకోవడంపై విశ్వవిద్యాలయాలు దృష్టి సారించాలి. తద్వారా ఈ రంగాల్లో దేశవ్యాప్తంగా నైపుణ్యం కలిగిన నిపుణులను తయారు చేయడంతో పాటు, బలమైన సంస్థాగత సామర్థ్యాలను అభివృద్ధి చేయాలి" అని డాక్టర్ మాండవీయ అన్నారు.

క్రీడా విశ్వవిద్యాలయాలు కేవలం క్రీడాకారుల తయారీకి మాత్రమే పరిమితం కాకుండా, క్రీడా నిర్వహణ, పరిపాలన, మొత్తం క్రీడా వ్యవస్థకు తోడ్పడగల నిపుణులను కూడా తీర్చిదిద్దాలి. భారతీయ క్రీడా విశ్వవిద్యాలయాలు ప్రపంచ స్థాయిలో తమదైన ముద్ర వేసి, ప్రపంచంలోని ప్రముఖ విశ్వవిద్యాలయాల్లో స్థానం సంపాదించాలన్నది మా లక్ష్యం" అని కేంద్ర మంత్రి పేర్కొన్నారు.

ఈ సమావేశానికి కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడలశాఖ సహాయ మంత్రి శ్రీమతి రక్షా ఖడ్సే, క్రీడల కార్యదర్శి శ్రీ హరి రంజన్ రావు, దేశవ్యాప్తంగా ఉన్న 13 క్రీడా విశ్వవిద్యాలయాల ఉపకులపతులు, ఇతర ప్రతినిధులు హాజరయ్యారు.

ఐసీఏఆర్-సీఐఎఫ్ఏ ఆధ్వర్యంలో 14వ ఇండియన్ ఫిషరీస్ అండ్ అక్వాకల్చర్ ఫోరమ్

న్యూ ఢిల్లీ, నవంబర్ 20:ఒడిశాలోని భువనేశ్వర్ లో ఉన్న ఐసీఏఆర్-సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫ్రెష్ వాటర్ ఆక్వాకల్చర్ (ఐసీఏఆర్-సీఐఎఫ్ఏ) వద్ద మత్స్య, ఆక్వాకల్చర్ రంగాల్లో ప్రధాన అంతర్జాతీయ శాస్త్రీయ సదస్సు అయిన 14వ భారత మత్స్య, ఆక్వాకల్చర్ ఫోరమ్ (14 ఐఎఫ్ఏఎఫ్) ఇవాళ ప్రారంభమైంది. 2026 నవంబర్ 18 నుంచి 20 వరకు మూడు రోజుల పాటు జరిగే ఈ సదస్సును ఆసియన్ ఫిషరీస్ సొసైటీ - ఇండియన్ బ్రాంచ్ (ఏఎఫ్ఎస్ఐబీ), ఐసీఏఆర్-సీఐఎఫ్ఏ (ఐసీఏఆర్-సీఐఎఫ్ఏ) కేంద్ర మత్స్య శాఖ నేషనల్ ఫిషరీస్ డెవలప్‌మెంట్ బోర్డు (ఎన్ఎఫ్‌డీబీ), ఒడిశా ప్రభుత్వ మత్స్య, పశు వనరుల అభివృద్ధి (ఎఫ్ఏఆర్‌డీ) శాఖ, ఆక్వాకల్చరిస్టుల సంఘం సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి.

''ట్రాన్స్‌ఫార్మింగ్ ఆక్వాకల్చర్ అండ్ ఫిషరీస్: బ్రిడ్జింగ్ సైన్స్ అండ్ సొసైటీ'' ఇతివృత్తంతో ఈ సదస్సు జరుగుతోంది. శాస్త్రీయ పరిజ్ఞానాన్ని ముందుకు తీసుకెళ్లటం, సాంకేతిక ఆవిష్కరణలను ప్రోత్సహించటం, పరిశోధకులు, విధాన నిర్ణేతలు, పరిశ్రమల భాగస్వాములు, మత్స్య రైతుల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయటంపై ప్రధానంగా ఇది దృష్టి సారిస్తుంది.

బ్యాంకాక్‌లోని నెట్‌వర్క్ ఆఫ్ ఆక్వాకల్చర్ సెంటర్స్ ఇన్ ఆసియా- పసిఫిక్ (ఎన్ఏసీఏ) డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎడ్వర్డో లియానో ఈ సదస్సును ప్రారంభించారు. అనంతరం ప్రసంగిస్తూ... ఆక్వాకల్చర్ రంగాన్ని మార్చేందుకు ఆవిష్కరణలు, నూతన సాంకేతికతల వినియోగాన్ని వేగవంతం చేయాల్సిన అవసరాన్ని స్పష్టం చేశారు.

ప్రతి కుటుంబం నుంచి ఒకరు బీమా పథకంలో చేరాలి!

కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించడమే పథకం లక్ష్యం
అర్హులైన వారంతా నమోదు చేసుకోవాలి
అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య సూచన



ఆదిలాబాద్, నవంబర్ 20: ప్రతి కుటుంబం నుంచి కనీసం ఒకరు ఇందిరమ్మ జీవిత బీమా పథకంలో చేరాలని జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య సూచించారు. శుక్రవారం దండేపల్లి మండలంలోని మాకులపేట గ్రామపంచాయతీలో ఇందిరమ్మ జీవిత బీమా పథకంపై నిర్వహించిన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించడమే ఇందిరమ్మ జీవిత బీమా పథకం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. కుటుంబంలో సంపాదించే వ్యక్తికి ఏదైనా అనుకోని ప్రమాదం జరిగినప్పుడు ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ఈ పథకం అండగా నిలుస్తుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ పథకంపై అవగాహన పెంచుకొని నమోదు చేసుకోవాలని సూచించారు.

ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ కుటుంబ భవిష్యత్తుకు భరోసా కల్పించుకోవాలని కోరారు. గ్రామస్థాయిలో అధికారులు, ప్రజాప్రతినిధులు పథకంపై ప్రజలకు అవగాహన కల్పించి, అర్హులైన వారందరూ నమోదు చేసుకునేలా కృషి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో లక్షెట్టిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కల వెంకటేశ్వర్లు, నెల్కి వెంకటాపూర్ సహకార సంఘం చైర్మన్ ముత్యాల శ్రీనివాస్, సర్పంచ్ శంకరయ్య, నంబాల సర్పంచ్ గోపే రాజమల్లు, లింగాపూర్ సర్పంచ్ మగ్గిడి శంకరమ్మ, మాజీ సర్పంచ్ అత్తె రామయ్య, ఉపసర్పంచ్, మండల ప్రత్యేక అధికారి దుర్గాప్రసాద్, ఎంపీడీవో జాగర్లమూడి ప్రసాద్, ఎంపీవో ప్రసాద్, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

యాసంగిలో ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలి

ఎల్‌నినో ప్రభావాలపై రైతులు అప్రమత్తంగా ఉండాలి
గ్రామాల్లో పర్యటించి సాగు విధానాలపై అవగాహన కల్పించాలి
ధాన్యం కొనుగోలు కేంద్రాలను సర్పంచులు సందర్శించాలి
41 కిలోలకు మించి తూకం వేయొద్దు
ప్రభుత్వ విప్ విజయ రమణారావు



కరీంనగర్, నవంబర్ 20:యాసంగి సీజన్‌లో రైతులు ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సూచించారు. పెద్దపల్లిలో శుక్రవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. వాతావరణ పరిస్థితులు, నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని పంటలను ఎంపిక చేసుకోవాలని, ఎల్‌నినో ప్రభావంతో ఎదురయ్యే పరిస్థితులను ముందుగానే అంచనా వేసి అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. రైతులకు సాగు విధానాలపై అవగాహన కల్పించేందుకు వ్యవసాయ, సంబంధిత శాఖల అధికారులు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించాలని ఆదేశించారు.

ఎల్‌నినో ప్రభావం వ్యవసాయ రంగంపై పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు ప్రణాళిక రూపొందించుకోవాల్సిన అవసరం ఉందని విజయ రమణారావు తెలిపారు. వర్షపాతం, నీటి లభ్యతలో మార్పులు సంభవించే పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని రైతులు తక్కువ నీటితో సాగు చేసుకునే ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అందుబాటులో ఉండి, అనువైన పంటల ఎంపిక, సాగు పద్ధతులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని చెప్పారు. ప్రభుత్వం వ్యవసాయ రంగానికి ప్రాధాన్యం ఇస్తోందని, రైతులకు అవసరమైన సమాచారం ఎప్పటికప్పుడు అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని పేర్కొన్నారు. అధికారులు గ్రామాలను సందర్శించి రైతులతో సమావేశాలు నిర్వహించాలని, ఆరుతడి పంటల సాగు వల్ల కలిగే ప్రయోజనాలను వివరించాలని సూచించారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ ప్రణాళికలు రూపొందించుకునేలా రైతులను చైతన్యపరచాలని తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రభుత్వ విప్ సూచించారు. కొనుగోలు కేంద్రాలను గ్రామ సర్పంచులు క్రమం తప్పకుండా సందర్శించి,ా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని చెప్పారు. ధాన్యం తూకం విషయంలో నిబంధనలు కచ్చితంగా పాటించాలని, 41 కిలోలకు మించి తూకం వేయొద్దని స్పష్టం చేశారు. రైతుల నుంచి అదనపు ధాన్యం తీసుకోకుండా పారదర్శకంగా కొనుగోళ్లు నిర్వహించాలని సూచించారు.

ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని విజయ రమణారావు పేర్కొన్నారు. ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిన్తుందని తెలిపారు. ఈ పథకం ప్రయోజనాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

ఇంటి సౌకర్యం లేని పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తోందని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇళు

మంజూరు చేసే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలని, నిజమైన అర్హులకు పథకం ప్రయోజనం అందేలా చూడాలని సూచించారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని విజయ రమణారావు పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో రహదారులు, తాగునీరు, పారిశుద్ధ్యం తదితర సదుపాయాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రజల అవసరాలను గుర్తించి ప్రాధాన్య క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు.

కొండగట్టు అంజనేయ స్వామి నిజరూప దర్శనం పూర్వజన్మ సుకృతం

ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చే శక్తిని సీఎం రేవంత్‌రెడ్డికి ప్రసాదించాలి
ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతం కావాలని ప్రార్థించాం
-శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్



కరీంనగర్, నవంబర్ 20: కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి నిజరూప దర్శనం చేసుకోవడం తన పూర్వజన్మ సుకృతమని తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంతోపాటు ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేసే శక్తిని ప్రజా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మరింత బలాన్ని ప్రసాదించాలని స్వామి వారిని ప్రార్థించినట్లు తెలిపారు. శుక్రవారం జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో నిర్వహించిన నిజరూప దర్శన కార్యక్రమంలో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఎస్పీ అశోక్‌కుమార్ పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ.. మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆహ్వానం మేరకు కొండగట్టు అంజనేయ స్వామి నిజరూప దర్శనం చేసుకోవడానికి వచ్చినట్లు తెలిపారు. 60 సంవత్సరాలకు ఒకసారి స్వామివారి విగ్రహానికి ఉన్న చందనాన్ని తొలగిస్తారని, ఇలాంటి అరుదైన సందర్భంలో నిజరూప దర్శనం చేసుకునే అవకాశం లభించడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని అన్నారు. ఈ పవిత్ర దర్శన భాగ్యాన్ని కల్పించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, స్థానిక నాయకులకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చేందుకు, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేసేందుకు ప్రజా ప్రభుత్వానికి ఆంజనేయ స్వామి సంపూర్ణ శక్తిని ప్రసాదించాలని ప్రార్థించినట్లు చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డికి మరింత బలాన్ని అందించి ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చే లా ఆశీర్వదించాలని కోరుకున్నట్లు పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రజలు ప్రస్తుతం ఎదుర్కొంటున్న కరువు పరిస్థితులను తట్టుకునే శక్తిని ప్రజలకు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రసాదించాలని స్వామివారిని ప్రార్థించినట్లు స్పీకర్ తెలిపారు. తెలంగాణ ప్రజలంతా కరువు పరిస్థితుల నుంచి క్షేమంగా బయటపడాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించినట్లు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరంలోని వలు ప్రముఖ దేవాలయాల అభివృద్ధికి పందల కోట్ల రూపాయలు విడుదల చేసి పనులు చేపడుతోందని తెలిపారు. కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయాన్ని కూడా అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. ల

స్వామివారి నిజరూప దర్శనం చేసుకునే భాగ్యం లభించడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు విజయవం తంగా కొనసాగేందుకు ఆంజనేయ స్వామి సంపూర్ణ ఆశీస్సులు, మద్దతు అందించాలని ఆకాంక్షిస్తున్నట్లు మంత్రి తెలిపారు.

ఈ కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, వెలమ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆలయ అర్చకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భారతదేశంలో సుస్థిరమైన క్రీడా లీగ్ పర్యావరణ వ్యవస్థను నిర్మించడానికి ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసిన యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ

న్యూఢిల్లీ, నవంబర్ 20:ఖేలో భారత్ నీతి, వికసిత్ భారత్=2047 దార్శనికతకు అనుగుణంగా భారతదేశంలో విస్తృతమైన, వృత్తిపరంగా నిర్వహించే, ఆర్థికంగా స్థిరమైన క్రీడా లీగ్ వ్యవస్థను అభివృద్ధి చేయడానికి సమగ్ర కార్యాచరణను రూపొందించేందుకు14 మంది సభ్యులతో కూడిన కమిటీని యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ, క్రీడల విభాగం ఏర్పాటు చేశాయి. ప్రతిభను గుర్తించడం, క్రీడాకారుల అభివృద్ధికి నిరంతరం నాణ్యమైన పోటీ వేదికలను అందించడం, ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించడం, క్రీడా నిర్వహణ, ప్రసారాలు, సాంకేతిక పరిజ్ఞానం, ఈవెంట్లు, అనుబంధ సేవా రంగాల్లో ఉపాధి అవకాశాలను సృష్టించడం ఈ లీగ్ వ్యవస్థ ముఖ్యోద్దేశం.

దేశంలోని పలు క్రీడా లీగ్‌లు వివిధ స్థాయుల్లో విజయాలు సాధించినప్పటికీ, బలమైన క్రీడా, సామాజిక సామర్థ్యం ఉన్న అనేక క్రీడా విభాగాలు ప్రారంభ దశల్లో వాణిజ్యపరంగా లాభాలను ఆర్జించడంలో సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. అందుకే ప్రస్తుత క్రీడా లీగ్ వ్యవస్థను ఈ కమిటీ అంచనా వేస్తుంది. లీగ్‌ల ఏర్పాటుకు, వాటి దీర్ఘకాలిక మనుగడకు ఆటంకం కలిగిస్తున్న ప్రధాన సమస్యలను, అడ్డంకులను గుర్తిస్తుంది. ముఖ్యంగా ఒలింపిక్ క్రీడలు, మహిళా క్రీడలు, యువజన క్రీడలు, దేశీయ క్రీడలు, వర్ధమాన క్రీడలకు ప్రాధాన్యతనిస్తుంది. వాటి క్రీడా, వాణిజ్య సామర్థ్యాలకు తగినట్లుగా అనువైన నిర్వహణ సమూనాలను సిఫార్సు చేస్తుంది. ఈ అంతరాన్ని పూడ్చడానికి ప్రైవేట్ రంగం, క్రీడా సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక సంస్థలు, సమాజం చురుకైన భాగస్వామ్యంతో పాటు వ్యవస్థీకృత ప్రభుత్వ సహకార యంత్రాంగాలను కమిటీ పరిశీలిస్తుంది. ఇందులో వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ (వీజీఎఫ్), ప్రత్యక్ష పరోక్ష ఆర్థిక సహాయం, ప్రభుత్వ క్రీడా మౌలిక సదుపాయాలను రాయితీపై వినియోగించుకునే అవకాశం లాంటి లక్షిత చర్యలను మదింపు చేస్తుంది.

ప్రస్తుతం కొనసాగుతున్న వ్యవస్థలో పరిమితులను కమిటీ అంచనా వేస్తుంది. ప్రాధాన్య క్రీడలను గుర్తించి వాటికి తగిన కార్యాచరణ సమూనాలను సిద్ధం చేస్తుంది. కార్పొరేట్ మూలధనం, ఫ్రాంచైజీ యాజమాన్యం, స్పాన్సర్‌షిప్‌లు, ప్రసార. డిజిటల్ హక్కులు, కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎన్ఆర్) ఫ్రెనాన్సింగ్‌ను ఆకర్షించడానికి చర్యలను సిఫార్సు చేస్తుంది. అలాగే క్షేత్ర స్థాయిలో యువత, మహిళల భాగస్వామ్యాన్ని పెంపొందించడానికి పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, స్థానిక క్లబ్బులతో లీగ్‌లను అనుసంధానించే వ్యూహాలను కమిటీ



ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్-2026' సన్నాహ కార్యక్రమాలకు కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ శ్రీకారం

న్యూ ఢిల్లీ, నవంబర్ 20: కేంద్ర శాస్త్ర-సాంకేతిక-భూవిజ్ఞాన శాస్త్ర (స్వతంత్ర బాధ్యత), సిబ్బంది-ప్రజా సమస్యలు-పింఛన్లు, అణుశక్తి-అంతరిక్ష శాఖలు సహా ప్రధానమంత్రి కార్యాలయ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ఇవాళ న్యూఢిల్లీలోని నేషనల్ మీడియా సెంటర్‌లో 12వ 'ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్-2026' (ఐఐఎస్ఎఫ్) సన్నాహకాల కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫెస్టివల్ వెబ్‌సైట్, కరదీపికలను కూడా ఆయన ఆవిష్కరించారు.

విజ్ఞాన భారతి (విభా) సహకారంతో శాస్త్ర-సాంకేతిక మంత్రిత్వ శాఖ పరిధిలోని బయోటెక్నాలజీ విభాగం (డీబీటీ) ఈ ప్రారంభోత్సవం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో భారత ప్రభుత్వ ప్రధాన శాస్త్రీయ సలహాదారు ప్రొఫెసర్ శ్రీ అజయ్ కుమార్ సూద్, డీబీటీ కార్యదర్శి డాక్టర్ శ్రీ రాజేష్ ఎన్.గోఖలే, 'విభా' జాతీయ కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ శ్రీ శివ్‌కుమార్ శర్మ వేదికనలంకరించారు.

శాస్త్ర-పారిశ్రామిక పరిశోధన విభాగం (డీఎస్ఐఆర్) కార్యదర్శి-సీఎస్ఐఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ శ్రీమతి ఎన్.కలైసెల్వి, డీఎస్టీ కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీ ఉమేష్ వి.వాఘ్మారే, పుణెలోని బ్రిక్?నేషనల్ సెంటర్ ఫర్ సెల్ సైన్స్ (ఎన్‌సీసీఎస్) కార్యదర్శి-డైరెక్టర్ డాక్టర్ శ్రీ థామస్ ప్యుకాడిల్ సహా సీనియర్ శాస్త్రవేత్తలు, సంస్థాగత డైరెక్టర్లు, వివిధ విభాగాల అధికారులు కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

అనంతరం కార్యక్రమానికి హాజరైన వారినుద్దేశించి ప్రసంగిస్తూ- "భారత్ శాస్త్ర విజ్ఞానం-ప్రపంచ భవిష్యత్తు" ఇతివృత్తంగా డిసెంబరు 19-22 తేదీల్లో 12వ 'ఐఐఎస్ఎఫ్-2026'కు పుణె ఆతిథ్యమిస్తుందని మంత్రి తెలిపారు. యావత్ మానవాళి సంక్షేమానికి దోహదం చేసే భారత శాస్త్రవిజ్ఞాన ఆవిష్కరణలు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రబోధిత 'విశ్వ బంధు భారత్' దార్శనికతకు ప్రతీకలని ఆయన పేర్కొన్నారు. ఇది నినాదం స్థాయిలో మిగిలిపోకుండా ఇవ్వటికే ఆచరణరూపం దాల్చిందని చెప్పారు. బయోటెక్నాలజీ విభాగం (డీబీటీ) రూపొందించిన దేశీయ వరిశోధన సరంజామాయే ఇందుకు నిదర్శనమని ఉదాహరించారు. ఈ సరంజామాను భారత వ్యోమగామి శుభాంశు శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లోకి కూడా తీసుకెళ్లారని గుర్తుచేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రయోగాత్మక ఫలితాలు యావత్ ప్రపంచానికి ప్రయోజనం చేకూరుస్తాయని చెప్పారు. వికసిత భారత్-2047 దిశగా ప్రస్థానంలో ప్రపంచ అగ్రగామిగా ఎదుగుతున్నదని డాక్టర్ జితేంద్ర సింగ్ పేర్కొన్నారు. ఇలాంటి తరుణంలో భారతీయ విజ్ఞానం ప్రపంచ శాస్త్ర విజ్ఞానవరణ వ్యవస్థను మరింత విస్తృతం చేయగలదని విశ్వాసం వెలిబుచ్చారు.

భారత శాస్త్ర విజ్ఞాన కార్యకలాపాల్లో కొన్నేళ్లుగా చోటు చేసుకుంటున్న వ్యూహాత్మక రూపాంతరీకరణను ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఇప్పటిదాకా నిర్వహించిన ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ సహా చెల్లాచెదరుగా, పదేపదే సాగే సదస్సులు, సమావేశాల స్థానంలో విభిన్న గుర్తింపుగల రెండు ప్రధాన జాతీయ కార్యక్రమాలను ప్రవేశపెట్టడంపై ప్రభుత్వం ఒక విస్పష్ట నిర్ణయం తీసుకున్నదని తెలిపారు. కేంద్రంలోని 13కు పైగా మంత్రిత్వశాఖలు, నోబెల్ బహుమతి గ్రహీతల భాగస్వామ్యంతో ప్రధానమంత్రి ఆధ్వర్యాన న్యూఢిల్లీలో ఇప్పటికే నిర్వహిస్తున్న ''ఎమర్జింగ్ సైన్స్-టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ కాంక్లేవ్' (ఈఎస్‌టీఐసీ) సరికొత్త అంశాలను అన్వేషించే ఒక విద్యాపరమైన సదస్సుగా నిలుస్తున్నదని ఆయన పేర్కొన్నారు. ఇక 'ఐఐఎస్ఎఫ్' అంతర్జాతీయ ప్రాధాన్యంతో ప్రజలందరినీ ఆకట్టుకునే ఉత్సవ వాతావరణాన్ని తెస్తుంది. దీని వేదికను చండీగఢ్, హైదరాబాద్, గోవా, ఢిల్లీ తదితర ప్రాంతాలకు మార్చడాన్ని ఉటంకిస్తూ, తొలిసారిగా పుణె నగరాన్ని ఎంపిక చేసినట్లు వివరించారు. తద్వారా ఈ పశ్చిమ ప్రాంత కేంద్రంలోని చైతన్యవంతమైన విద్యా-పరిశోధన-పారిశ్రామిక వ్యవస్థ సద్వినియోగం కాగలదన్నారు.

జీన్ ఎడిటింగ్, యాంటీబాడీలు, ఇన్సులిన్ ఉత్పత్తి నుంచి భావితరం ఇంధన వనరులు, వాస్తవ పరిమాణాన్ని మించిన సంలీన 3డీ కణం దాకా విస్తరించిన సంక్లిష్ట భవిష్యత్ రంగాలను విభిన్న భాగస్వాములకు అనుగుణంగా రూపొందించిన ఆకర్షణీయ రూపంలో వివరించడమే 'ఐఐఎన్ఎఫ్-2026' రూపకల్పన ఉద్దేశమన్నారు. విద్యాసంబంధ ప్రసంగాలకు అతీతంగా 2001 నోబెల్ గ్రహీత సర్ టిమ్ హంట్ ప్రత్యేక ఉపన్యాసం సహా బీ2బీ సమావేశాలు, హ్యాకథాన్‌లు, సైన్స్ సఫారీల ద్వారా పిల్లలు, యువత, మహిళలు, ప్రస్తుత-వర్ధమాన అంకుర సంస్థలు, పరిశ్రమలకు ఈ వేదిక ప్రత్యేకంగా బాటలు వేస్తుంది. తద్వారా యువతరం తమ సామర్థ్యాలను వెలికితీసి, ఆలోచనలను వ్యవస్థలుగా మార్చగలరని పేర్కొన్నారు.

"ఏకోన్ముఖ ప్రభుత్వ, విజ్ఞాన, జాతీయ, సమగ్ర సమాజం" విధానాన్ని సమర్థించిన 'విభా'తో పాటు డాక్టర్ శివకుమార్ శర్మను ప్రశంసించారు. పుణె ఉత్సవానికి ముందు చెన్నై, కోల్‌కతా, డెహ్రాడూన్, తిరువనంతపురం, పుణె, హైదరాబాద్, బెంగళూరు, ముంబై, ఇంఫాల్, ఇండోర్, మొహాలీ, అహ్మదాబాద్ సహా 13 నగరాల్లో సన్నాహక కార్యక్రమాలను నిర్వహిస్తారని వెల్లడించారు. ఈ దిశగా 'విభా' కీలక పాత్ర పోషించడాన్ని డాక్టర్ జితేంద్ర సింగ్ కొనియాడారు. భారత విజ్ఞాన గాథను దేశం నలుమూలలకూ తీసుకెళ్లేందుకు మీడియా ప్రతినిధులందరూ ఈ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనడమే కాకుండా పుణె నగరానికి కూడా రావాలని ఆయన కోరారు.

ప్రభుత్వ ప్రధాన శాస్త్రీయ సలహాదారు ప్రొఫెసర్ అజయ్ కుమార్ సూద్ మాట్లాడుతూ- 'ఐఐఎస్ఎఫ్-2026'ను ఒక విశిష్ట విజ్ఞాన వేడుకగా అభివర్ణించారు. యువతను శాస్త్ర విజ్ఞాన రంగంలోకి తేవడం, పరిశోధన ప్రయోగశాలలకు అతీతంగా ప్రజల చైతన్యంలో శాస్త్రీయ దృక్పథాన్ని పాదుకొల్పడం లక్ష్యంగా నిర్వహించే సామూహిక జాతీయ కృషికి ఇది ప్రతిరూపమని ఆయన పేర్కొన్నారు. "భారత్ శాస్త్ర విజ్ఞానం-ప్రపంచ భవిష్యత్తు" ఇతివృత్తాన్ని, భారత ప్రాచీన 'వసుధైవ కుటుంబకం' తత్వంతో ప్రొఫెసర్ సూద్ అనుసంధానించారు. 'వ్యాక్సిన్ మైత్రి' నుంచి సార్వజనీన డిజిటల్ మౌలిక సదుపాయాల (డీపీఐ) దాకా స్వదేశీ ఆవిష్కరణలను విస్తృతంగా వంచుకోవడానికి భారత్ వలుమార్లు నంసిద్ధత వెలిబుచ్చిందని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో వికసిత భారత్ కోనం అత్యాధునిక, ప్రజోపయోగ ఆవిష్కరణలకు యువతరం ముందడుగు వేసే విధంగా 'ఐఐఎస్ఎఫ్-2026'తో పెల్లుబికే ఉత్సాహం స్ఫూర్తినిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో స్వాగతోపన్యాసం చేసిన డీబీటీ కార్యదర్శి డాక్టర్ శ్రీ రాజేష్ ఎస్.గోఖలే మాట్లాడుతూ- 'ఐఐఎస్ఎఫ్'కు 2015లో శ్రీకారం చుట్టినప్పటి నుంచి ఇది ప్రజా కేంద్రకంగా నిలిచిందని పేర్కొన్నారు. జిజ్ఞాసవరులైన విద్యార్థులు, స్ఫూర్తిదాయకులైన ఉపాధ్యాయులు, చిన్న పట్టణాల ఆవిష్కర్తలు సహా నిత్యం భూసార ఇంజనీరింగ్ చేసే రైతులను ఇది మమేకం చేస్తోందని తెలిపారు. సమాజం, ప్రభుత్వం, విపణులను విజ్ఞాన శాస్త్రంతో ముడిపెట్టే వేదిక కావడం 'ఐఐఎస్ఎఫ్' మూల రూపమని చెప్పారు. ఇందులో సామాజిక అవసరాలు పరిశోధనకు మార్గనిర్దేశం చేస్తే, ఆవిష్కరణకు ప్రభుత్వం సాధికారత కల్పించడం ద్వారా వాటిని మార్కెట్లు ప్రజా ప్రయోజనాలుగా మారుస్తాయని వివరించారు. ప్రస్తుత 12వ 'ఐఐఎస్ఎఫ్-2026'లో అణుశక్తి విభాగం, నీతి ఆయోగ్ పరిధిలోని అటల్ ఇన్నోవేషన్ మిషన్ (ఏఐఎం) సహా కీలక విజ్ఞానశాస్త్ర విభాగాలు కూడా పాలుపంచుకుంటున్నాయని డాక్టర్ గోఖలే తెలిపారు.

ఈ నందర్భంగా పుణె నగర సమీపంలోని ఐదు ప్రాంగణాల్లో "ఒకే దేశం-ఒకే విజ్ఞాన ఉత్సవం" నినాదంతో నిర్వహించనున్న ఐఐఎన్ఎఫ్-2026 నన్నాహక కార్యక్రమాల నమగ్ర బృహత్పణాళికను 'బ్రిక్స్-ఎన్‌సీసీఎస్' డైరెక్టర్ డాక్టర్ శ్రీ థామస్ ప్యుకాడిల్ ప్రకటించారు. ఈ మేరకు ఎన్‌సీసీఎస్, సీఎస్ఐఆర్?నేషనల్ కెమికల్ లాబొరేటరీ (ఎన్‌సీఎల్), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐఐఎస్ఈఆర్) పుణె, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ట్రాపికల్ మెటియోరాలజీ (ఐఐటీఎం), సీఓఈవీ టెక్నలాజికల్ యూనివర్సిటీ ప్రాంగణాల్లో నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

'ఐఐఎస్ఎఫ్-2026' కింద 7 కేంద్ర మంత్రిత్వశాఖలు-విభాగాలు, 16 జాతీయ సంస్థల భాగస్వామ్యంతో 17 కార్యక్షేత్రాలలో నాలుగు రోజుల పాటు 26 కార్యక్రమాలు నిర్వహిస్తారు. బయో-ఈ3 విధానానికి అనుగుణంగా బయో మాన్యుఫ్యాక్చరింగ్‌పై అంతర్జాతీయ సదస్సు, వైద్యులు-విద్యావేత్తల సదస్సు, 1,800 మంది విద్యార్థులతోపాటు 200 మంది ఉపాధ్యాయుల కోసం "ది న్యూ నలంద" 'సైన్స్ అండ్ టెక్నాలజీ విలేజ్', 1,200 మంది విద్యార్థుల కోనం విద్యార్థి-శాస్త్రవేత్తల గోష్ఠి, గురుకుల ఉపాధ్యాయుల వర్క్‌షాప్, 8 జోన్ల సైన్స్ సఫారీ, చంద్రయాన్-3, గగన్‌యాన్, ఐఎన్ఎస్ విక్రాంత్, మిషన్ శక్తి సహా క్వాంటం, సెమికండక్టర్లు, సముద్ర అగాధాన్వేషణ రంగాల జాతీయ మిషన్లను ప్రదర్శించే 'పబ్లిక్ సైన్స్-టెక్నాలజీ-డిఫెన్స్-స్పేస్ ఎక్స్‌పో' వంటివి కూడా ఇందులో భాగంగా ఉంటాయి.

పటిష్ట విధానం, ప్రపంచవ్యాప్త అవగాహన కార్యక్రమంలో 'ఐఐఎస్ఎఫ్-2026' వేడుక ముగుస్తుంది. ఈ క్రమంలో 150 సంస్థల అధిపతుల కోసం 'విజన్ సంసద్', సైన్స్ డిప్లొమసీ కాంక్లేవ్, మూడు ఖండాలకు విస్తరించిన గ్లోబల్ ఎస్ అండ్ టి అలయన్స్, 150 ఎన్జీవోలతో నేషనల్ సోషల్ ఆర్గనైజేషన్స్ అండ్ ఇన్‌స్టిట్యూషన్స్ మీట్ (ఎన్ఎన్ఓఐఎం), నారీశక్తి, వైజ్ఞానిక, మరాఠా కోటల ఇంజనీరింగ్ వారసత్వాన్ని చాటిచెప్పే శివ్-దుర్గ్ వంటి కార్యక్రమాలను కూడా నిర్వహిస్తారు. అటుపైన విజన్ సంసద్ డిక్లరేషన్-2026, ఎన్ఎస్ఓఐఎం డిక్లరేషన్, బయో-డిప్లొమసీ భవిష్యత్ ప్రణాళిక సహిత సైన్స్ డిప్లొమసీపై 'ఐఐఎన్ఎఫ్-2026' స్టేట్‌మెంట్, బయో మాన్యుఫ్యాక్చరింగ్ కోసం భవిష్యత్ ప్రణాళిక, వంటి నిర్దిష్ట జాతీయ స్థాయి పత్రాల ప్రకటనతో పాటు మెంటరింగ్, ఇంక్యుబేషన్ దిశగా ఆశావహ విద్యార్థి ఆవిష్కరణలకు గుర్తింపునిచ్చే అవకాశం కూడా ఉందని భావిస్తున్నారు.

వీబీ-జీ రామ్ జీ అమల్లో పారదర్శకతను, జవాబుదారీతనాన్ని బలోపేతం చేసేలా అంబుడ్స్‌పర్సన్ మార్గదర్శకాలను జారీ చేసిన గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ

న్యూ ఢిల్లీ, నవంబర్ 20:వికసిత్ భారత్ - రోజ్‌గార్, అజీవికా మిషన్ ((గ్రామీణ్) హామీ: వీబీ-జీ రామ్ జీ చట్టం-2025 అమలులో పారదర్శకత, జవాబుదారీతనం, పౌర భాగస్వామ్యం కోసం అంబుడ్స్‌పర్సన్, అప్పీలేట్ అథారిటీ మార్గదర్శకాల ద్వారా విధానాలను బలోపేతం చేసింది.

కార్మికుల చట్టబద్ధమైన హక్కులను పరిరక్షించడానికి, అమలుకు సంబంధించిన ఫిర్యాదులను పరిష్కరించడానికి, కార్యక్రమ ప్రయోజనాలను జవాబుదారీతనంతో అందించడాన్ని ప్రోత్సహించడానికి సంస్థాగత యంత్రాంగాలను బలోపేతం చేయడం ద్వారా ఈ మార్గదర్శకాలు వీబీ?జీ రామ్ జీ చట్టం స్ఫూర్తిని మరింత బలోపేతం చేస్తాయి. కార్యక్రమానికి సంబంధించిన జవాబుదారీ విధానంలో ముఖ్యమైన వారధిగా అంబుడ్స్ పర్సన్ వ్యవహరిస్తారు. అలాగే గ్రామీణ పౌరులు ఫిర్యాదులు చేయడానికి, తగిన పరిష్కారం కోరడానికి సులభంగా అందుబాటులో ఉండే యంత్రాంగాన్ని అందిస్తారు.

జాబ్ కార్డులు, ఉపాధి, వేతన చెల్లింపులు, ఆలస్య పరిహారం, పని ప్రదేశాల్లో సౌకర్యాలు, మస్టర్ రోల్స్, చట్టబద్ధమైన హక్కుల నిరాకరణకు సంబంధించిన ఫిర్యాదులను జిల్లా స్థాయిలో నియమితులైన ప్రత్యేక అంబుడ్స్‌పర్సన్ పరిష్కరిస్తారు. వివక్ష, వేధింపులు, మహిళలు, బలహీన వర్గాలతో సహా కార్మికుల హక్కుల ఉల్లంఘనలను కూడా ఈ మార్గదర్శకాలు పరిగణనలోకి తీసుకుంటాయి. తద్వారా అటువంటి సమస్యలకు తగిన ప్రాధాన్యం లభించేలా చూస్తాయి.గ్రామీణాభివృద్ధి, ప్రజా పరిపాలన, న్యాయం, విద్యాబోధన, సామాజిక సేవ, నిర్వహణ రంగాల్లో అనుభవం ఉన్న అర్హులైన అభ్యర్థుల పరిధిని విస్తృతం చేయడం ద్వారా అంబుడ్స్‌పర్సన్ల సంస్థాగత సామర్థ్యాన్ని ఈ మార్గదర్శకాలు బలోపేతం చేస్తాయి. పనిలో కొనసాగింపు, సమర్థవంతమైన పనితీరుకు తోడ్పడేలా పదవీకాలం, వేతనాలకు సంబంధించిన నిబంధనలను కూడా సవరించారు. క్షేత్రస్థాయి పర్యటనల సమయంలో తీసే జియో-ట్యాగ్, టైమ్-స్టాంప్ ఫోటోలు ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియలో డాక్యుమెంటేషన్‌ను, ఆధారాలను గుర్తించడాన్ని, పారదర్శకతను మరింత బలోపేతం చేస్తాయి.ప్రజల భాగస్వామ్యంతో పారదర్శకతను, జవాబుదారీతనాన్ని పెంపొందించే కీలక సాధనంగా సోషల్ ఆడిట్ పాత్రను ఈ మార్గదర్శకాలు మరింత బలోపేతం చేస్తున్నాయి. ప్రతి నెలా కనీసం మూడు సామాజిక తనిఖీ ప్రజా విచారణలకు లేదా గ్రామసభలకు అంబుడ్స్‌పర్సన్లు హాజరవుతారు. దీనివల్ల ప్రజల సమస్యలను నేరుగా విని, తగిన చర్యలు తీసుకునే అవకాశం లభిస్తుంది. వ్యక్తిగత ఫిర్యాదులతో పాటు సోషల్ ఆడిట్ నివేదికలు, ప్రజాభిప్రాయాల ఆధారంగా లోపాలను గుర్తించి, నిర్దేశిత నిబంధనల ప్రకారం దిద్దుబాటు చర్యలు చేపడతారు.

డిజిటల్ పర్యవేక్షణ, బహిరంగ సమాచార వెల్లడి, సోషల్ ఆడిట్ సహా వీబీ?జీ రామ్ జీ పరిధిలో చేవట్టే పారదర్శక చర్యలకు అంబుడ్స్‌పర్సన్, అప్పిలేట్ అథారిటీ వ్యవస్థ మరింత బలాన్ని చేకూరుస్తుంది. పారదర్శక అమలును ప్రోత్సహించడం, పర్యవేక్షణను పటిష్ఠం చేయడం, ఫిర్యాదులను క్రమబద్ధమైన, జవాబుదారీ ప్రక్రియ ద్వారా పరిష్కరించడం ఈ యంత్రాంగాల ఉమ్మడి లక్ష్యం.

ఈ మార్గదర్శకాల ద్వారా వీబీ?జీ రామ్ జీ పరిధిలో పౌర-కేంద్రక పాలనను మరింత బలోపేతం చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుంది. తద్వారా గ్రామీణ కార్మికులకు ఫిర్యాదుల పరిష్కారానికి సులభమైన మార్గాలు అందుబాటులో ఉండేలా, పథకం అమలు పారదర్శకంగా, వేగవంతంగా, జవాబుదారీగా సాగేలా చూస్తుంది.

ప్రతి కుటుంబానికి భరోసా కల్పించడమే లక్ష్యం

పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయంరాష్ట్ర ప్రభుత్వ విప్ విజయరమణారావు



కరీంనగర్, నవంబర్ 20: రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత, భరోసా కల్పించాలనే సంకల్పంతో కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ జీవిత బీమా పథకం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. శుక్రవారం పెద్దపల్లి పట్టణంలోని 11వ వార్డులో రంగంపల్లి బస్టీ దవాఖాన వద్ద ఇందిరమ్మ జీవిత బీమా పథకానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పథకం ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు.

ప్రజలకు కష్టకాలంలో ఆర్థికంగా అండగా నిలవాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని చేపట్టిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ పథకానికి సంబంధించిన వివరాలు తెలుసుకొని నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. అనంతరం పలువురు లబ్ధిదారులకు ఇందిరమ్మ జీవిత బీమా పథకానికి సంబంధించిన ఆన్‌లైన్ ప్రొసీడింగ్స్‌ను అందజేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలకు చేరేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు.

అనంతరం పట్టణంలోని 3వ వార్డులో గౌరెడ్డిపేట రోడ్డు రైల్వే గేటు వద్ద రూ.30 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు శిలాఫలకాన్ని ఆవిష్కరించి ప్రారంభించారు. పట్టణంలోని ప్రతి వార్డులో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ రహదారులు, డ్రైనేజీ తదితర అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడంతో పాటు వార్డుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణంతో స్థానిక ప్రజలకు రాకపోకల్లో సౌకర్యం కలగనుందని, ముఖ్యంగా వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తగ్గనున్నాయని తెలిపారు. చేపట్టిన అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, స్థానిక కౌన్సిలర్లు కుదరి అనూష మహేందర్, అక్కేపల్లి సుజాత క్రాంతి, ఇతర కౌన్సిలర్లు, పీఏసీఎస్ చైర్మన్ ముత్యాల నరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మెప్మా ఆర్పీలు, మహిళలు పాల్గొన్నారు.


శాలువాలకు బదులు పుస్తకాలు బహూకరించండి

పుస్తక పఠన సంస్కృతిని ప్రోత్సహించాలి
విద్యార్థులు చిన్నతనం నుంచే చదవడం అలవాటు చేసుకోవాలి
సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గ ప్రసాద్ పిలుపు



ఖమ్మం, నవంబర్ 20: సమాజంలో పుస్తక పఠన సంస్కృతిని మరింతగా పెంపొందించాల్సిన అవసరం ఉందని ఖమ్మం సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గ ప్రసాద్ పిలుపునిచ్చారు. వివిధ కార్యక్రమాలకు హాజరయ్యే ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, అధికారులకు శాలువాలు కప్పే సంప్రదాయానికి బదులుగా పుస్తకాలను బహుమతిగా అందించే విధానాన్ని ప్రోత్సహించాలని సూచించారు. పుస్తకాలను బహూకరించడం ద్వారా చదివే అలవాటును పెంపొందించడంతో పాటు విజ్ఞాన వ్యాప్తికి దోహదపడినవారమవుతామని పేర్కొన్నారు.ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నవంబర్ 14 నుంచి నిర్వహిస్తున్న 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలు శుక్రవారం జిల్లా గ్రంథాలయ ప్రాంగణంలో ఘనంగా జరిగాయి. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరైన పువ్వాళ్ల దుర్గ ప్రసాద్ విద్యార్థులు, చిన్నారులు, ఉపాధ్యాయులు, పాఠకులను ఉద్దేశించి ప్రసంగించారు. పుస్తకాలు మనిషి జీవితానికి నిజమైన మార్గదర్శకాలన్నారు. జ్ఞానాన్ని అందించడంతో పాటు మంచి ఆలోచనా విధానాన్ని అలవర్చుకునేందుకు పుస్తక పఠనం ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. విద్యార్థులు చిన్నతనం నుంచే పుస్తకాలు చదవడాన్ని జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని, గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుంటూ తమ జ్ఞాన పరిధిని విస్తరించుకోవాలని సూచించారు. సమాజంలో విద్యాభివృద్ధికి, విజ్ఞాన వికాసానికి గ్రంథాలయాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు.

శాలువాల కంటే పుస్తకాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చే సంప్రదాయం రావాలని పువ్వాళ్ల దుర్గ ప్రసాద్ ఆకాంక్షించారు. అతిథులకు పుస్తకాలను జ్ఞాపికలుగా అందించడం ద్వారా వారిలోనూ పఠనాసక్తి పెరుగుతుందని, ఆ పుస్తకాలు మరికొందరికి విజ్ఞానాన్ని పంచే సాధనాలుగా మారుతాయని వివరించారు. ప్రతి ఒక్కరూ ఈ మంచి సంప్రదాయాన్ని ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన వివిధ సాంస్కృతిక, సాహిత్య, విద్యా, సృజనాత్మక పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు, కళాకారులకు బహుమతులు అందజేసి అభినందించారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గ ప్రసాద్‌ను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్, సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి, మాజీ కార్పొరేటర్, సీనియర్ నాయకుడు కమర్తపు మురళి, సీనియర్ నాయకులు రావూరి సైదుబాబు, రాంబాబు, గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



నూతన మార్కెట్ యార్డుకు ఐదెకరాల స్థలం కేటాయించాలి

చౌటుప్పల్ మార్కెట్ కమిటీ పాలకవర్గ సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం


నల్గొండ, నవంబర్ 20: చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో సమీకృత ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం చేపడుతున్న నేపథ్యంలో నూతన మార్కెట్ యార్డు నిర్మాణానికి మండలంలోని మల్కాపురం వద్ద ఐదెకరాల అనువైన ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ఏకగ్రీవంగా తీర్మానించింది.

శుక్రవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అధ్యక్షతన పాలకవర్గ సాధారణ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ.. రైతులు తాము పండించిన పంటలను విక్రయించుకునేందుకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా మల్కాపురం వద్ద ఉన్న ప్రభుత్వ స్థలాన్ని మార్కెట్ యార్డుకు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇందుకు సంబంధించిన తీర్మానాన్ని ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదించారు.

ఈ సమావేశంలో చౌటుప్పల్ పురపాలక సంఘం చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్‌గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, వెలిమినేడు పీఏసీఎస్ చైర్మన్ రఘుమారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బోయ వెంకటేష్, కరంటోతు శంకర్‌నాయక్, దిల్లి చంద్రకళ, మహమ్మద్ గౌస్‌ఖాన్, చిమ్మల వెంకట్‌రెడ్డి, కొమ్ము లక్ష్మయ్య, పబ్బు శ్రీకాంత్‌గౌడ్, మర్రి రాజిరెడ్డి, సూర్వి వెంకటేష్‌గౌడ్

57వ ఇఫీ 2026లో కొత్తగా యానిమేషన్ విభాగం.. భావోద్వేగాలకు పెద్దపీట వేసే యానిమేషన్ చిత్రాలకు ప్రత్యేక గుర్తింపు



న్యూ ఢిల్లీ, నవంబర్ 20:సాధారణ చిత్రాలకు ప్రాణం పోసి మనసును హత్తుకునే కథలుగా మలచగల ప్రత్యేక శక్తి యానిమేషన్‌కు ఉంది. సంస్కృతి, వయసుతో సంబంధం లేకుండా అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకోవడం దీని ప్రత్యేకత. యానిమేషన్ చిత్రాల్లో కళాత్మకత, భావోద్వేగాల లోతును చాటిచెప్పేందుకు 57వ భారత అంతర్జాతీయ చలనచిత్రోత్సవం (ఇఫీ) 2026లో కొత్తగా ప్రత్యేక యానిమేషన్ విభాగాన్ని ప్రవేశపెడుతున్నారు. జపాన్, ఫ్రాన్స్, చైనా, సింగపూర్, అమెరికా దేశాల నుంచి ఎంపిక చేసిన ఐదు అత్యుత్తమ అంతర్జాతీయ యానిమేషన్ చిత్రాలను ఈ విభాగంలో ప్రదర్శించనున్నారు. అద్భుతమైన దృశ్యాలతో కనువిందు చేయడమే కాకుండా ప్రేక్షకుల హృదయాలను స్పృశించే చిత్రాలకు ఈ విభాగం వేదికగా నిలవనుంది.

చెర్రీ అండ్ పర్జిన్ (జపాన్)

ఆధునిక ప్రేమ సంబంధాలు, సామాజిక ఆందోళనలను సున్నితంగా ఆవిష్కరించే జపాన్ యానిమేషన్ చిత్రం 'చెర్రీ అండ్ పర్జిన్'. మసానావో కవాజిరి దర్శకత్వం వహించిన ఈ 2026 చిత్రం ఇద్దరు వ్యక్తుల మధ్య క్రమంగా చిగురించే అనుబంధాన్ని చూపిస్తుంది. మహిళలతో మాట్లాడటానికి ఇబ్బందిపడే 32 ఏళ్ల ర్యో అనే శృంగార మాంగా చిత్రకారుడు, నిజజీవితంలో పురుషులతో మెలగడానికి సంకోచించే 28 ఏళ్ల అమీ చుట్టూ కథ సాగుతుంది. ప్రేమ సంబంధాల్లో అనుభవం లేకపోవడం, తమలోని భయాలు, అభద్రతా భావాల మధ్య వీరిద్దరూ కలుసుకుంటారు. క్రమంగా ఒకరినొకరు అర్థం చేసుకుంటూ తమలోని సంకోచాలను అధిగమిస్తారు. నిజమైన అనుబంధంలో దాగి ఉన్న ఆనందాన్ని తెలుసుకుంటారు.

వాస్తవ నటీనటులతో చిత్రీకరించిన దృశ్యాలను మాంగా యానిమేషన్‌తో మేళవించి హాస్యం, ఆత్మీయత కలగలిసిన రీతిలో దర్శకుడు ఈ కథను తెరకెక్కించారు. ఒసాకా యూనివర్సిటీ ఆఫ్ ఆర్ట్స్‌లో విద్యనభ్యసించిన కవాజిరి, 2018లో రూపొందించిన 'ఏ జపనీస్ బాయ్ హూ డ్రాస్' అనే యానిమేషన్ లఘుచిత్రంతో పలు చలనచిత్రోత్సవాల్లో గుర్తింపు పొందారు. వాస్తవ దృశ్యాలు, యానిమేషన్‌ను కలిపి రూపొందించే ఆయన ప్రత్యేక శైలి జపాన్‌తో పాటు అంతర్జాతీయంగానూ ప్రశంసలు అందుకుంటోంది.

జిమ్ క్వీన్ (ఫ్రాన్స్)

క్వీన్'. నికోలస్ అథానే, మార్కో న్గుయెన్ సంయుక్తంగా దర్శకత్వం వహించిన ఈ 2026 చిత్రం పారిస్ నేపథ్యంలో సాగుతుంది. నగరంలోని స్వలింగ సంపర్కుల సమాజంలో ఎంతో ఆదరణ పొందిన ఫిట్‌నెస్ ఇన్‌ఫ్లుయెన్సర్ జిమ్ ఈ కథలో ప్రధాన పాత్రధారి. 'హెటెరోసిన్' అనే అంతుచిక్కని వైరస్ స్వలింగ సంపర్కులైన పురుషులను భిన్నలింగ సంపర్కులుగా మార్చడం ప్రారంభించడంతో జిమ్ జీవితం ఒక్కరాత్రిలో తలకిందులవుతుంది. తనను అనుసరించేవారు, స్నేహితులు, సామాజిక హోదాను అతడు కోల్పోతాడు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో అతనికి అండగా నిలిచేది పెద్దగా ప్రజాదరణ లేని యువకుడు లూసియన్ మాత్రమే. ఈ వైరస్‌కు చికిత్స అందించగల వైద్యుడిని వెతుకుతూ వీరిద్దరూ పారిస్‌లోని సందడిగా ఉండే మరైస్ ప్రాంత వీధుల్లో ప్రయాణం ప్రారంభిస్తారు.

ఈ చిత్ర దర్శకులిద్దరూ ప్రసిద్ధ గొబెలిన్స్ యానిమేషన్ విద్యాసంస్థలో శిక్షణ పొందారు. నికోలస్ అథానే గతంలో 'రేమాన్' గేమ్స్, 'ది రబ్బీస్ క్యాట్', 'ది రెడ్ టర్టిల్' వంటి ప్రాజెక్టుల్లో పనిచేశారు. 'మిస్టర్ ఫ్లూప్', 'స్టార్టప్ హీరోస్', 'పీపూడో' వంటి యానిమేషన్ ధారావాహికలకు సహదర్శకత్వం వహించారు. మార్కో న్గుయెన్ 'ది రబ్బీస్ క్యాట్', 'ఎర్నెస్ట్ అండ్ సెలెస్టీన్', 'ది సమ్మిట్ ఆఫ్ ది గాడ్స్' వంటి చిత్రాలకు అందించిన సేవలతో దృశ్యకళా రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందారు.

లైట్ పిల్లర్ (చైనా)

వేగంగా మారుతున్న ప్రపంచంలో ఒంటరితనం, ఆరాటం, అనుబంధాలను ఆవిష్కరించే చైనా యానిమేషన్ చిత్రం 'లైట్ పిల్లర్'. రచయిత, దర్శకుడు, ప్రొడక్షన్ డిజైనర్ షు జావో తొలిసారిగా పూర్తి నిడివి యానిమేషన్ చిత్ర దర్శకుడిగా రూపొందించిన 2026 చిత్రం ఇది. అంతరిక్ష ప్రయాణాలు సాధారణమైన భవిష్యత్ ప్రపంచం నేపథ్యంలో కథ సాగుతుంది. దివాలా తీసిన ఓ సినిమా స్టూడియో ప్రాంగణాన్ని శుభ్రం చేసే జా అనే ఒంటరి వ్యక్తి, ఆకర్షణీయమైన వర్చువల్ ప్రపంచంలో ఒక మహిళతో ప్రేమలో పడతాడు. ఆమెను కలుసుకునేందుకు చంద్రుడిపైకి వెళ్లే టికెట్ కొనడానికి అదనపు గంటలు పనిచేసి డబ్బు సంపాదిస్తాడు. అయితే తాను కొనుగోలు చేసిన టికెట్ చెల్లదని తెలుసుకుని నిరాశ చెందుతాడు. ఇదే సమయంలో ఓ సినిమా క్లైమాక్స్ సన్నివేశం చిత్రీకరణ కోసం పాత స్టూడియోను కూల్చివేసేందుకు చిత్ర బృందం అక్కడికి వస్తుంది. తనకు తెలిసిన ఏకైక ప్రపంచమైన ఆ స్టూడియోతో పాటే తానూ అంతమైపోవాలని జా భావోద్వేగభరితమైన నిర్ణయం తీసుకుంటాడు.

1991లో చైనాలోని అన్షాన్‌లో జన్మించిన షు జావో, బీజింగ్ ఫిల్మ్ అకాడమీ నుంచి మాస్టర్స్ డిగ్రీ పొందారు. గతంలో ఆయన రూపొందించిన 'నో చేంజెస్ హావ్ టేకెన్ ఇన్ అవర్ లైఫ్' అనే యానిమేషన్ లఘుచిత్రం అంతర్జాతీయంగా ప్రశంసలు అందుకుంది. ఈ చిత్రం రోటర్‌డామ్ అంతర్జాతీయ చలనచిత్రోత్సవంలో తొలిసారిగా ప్రదర్శితమైంది.

మ్యాజిక్ అట్లాస్ (సింగపూర్)

జ్ఞాపకాలు, ప్రతిఘటన ఇతివృత్తాల ఆధారంగా సింగపూర్ నుంచి వస్తున్న చైనీస్ భాషా యానిమేషన్ చిత్రం 'మ్యాజిక్ అట్లాస్'. సన్ షున్ దర్శకత్వం వహించిన ఈ 2026 చిత్రం లోతైన సామాజిక సందేశంతో కూడిన రూపక కథగా తెరకెక్కింది. ప్రపంచానికి దూరంగా ఉన్న లువోచా అనే బొగ్గు రాజ్యంలోకి ఓ రహస్య మాంత్రికుడు ప్రవేశించడంతో అప్పటికే ఉద్రిక్తతలు నెలకొన్న సమాజంలో భయం, అశాంతి మరింత పెరుగుతాయి. అధికారులు ఆ మాంత్రికుడిని అరెస్టు చేసి షియావో జి అనే అనాథ బాలుడితో కలిసి జైలులో నిర్బంధిస్తారు. మిమెంగ్ ఉత్సవం సందర్భంగా మాంత్రికుడిని సజీవ దహనం చేయడానికి కొద్దిసేపటి ముందు అతడు రహస్యంగా ఓ మాయా అట్లాస్‌ను ఆ బాలుడికి అప్పగిస్తాడు. పౌరులు తమ గతాన్ని మరిచిపోయేలా చేసే ప్రభుత్వ ఆచారమే ఈ మిమెంగ్ ఉత్సవం.

1980లో చైనాలోని ఫుషిన్‌లో జన్మించిన సన్ షున్, బీజింగ్‌లో నివసిస్తున్న కళాకారుడు. చైనా అకాడమీ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్‌లో విద్యనభ్యసించిన ఆయన 2005లో 'పై యానిమేషన్ స్టూడియో'ను స్థాపించారు. ఆయన రూపొందించిన చిత్రాలు వెనిస్, బెర్లిన్ చలనచిత్రోత్సవాల్లో ప్రదర్శితమయ్యాయి. లోకార్నో, టోక్యో చలనచిత్రోత్సవాల్లో పోటీ విభాగాల్లో ప్రదర్శితమైన 'మ్యాజిక్ అట్లాస్' ఇప్పుడు ఇఫీ ప్రేక్షకుల ముందుకు రానుంది.

రే గన్ (అమెరికా)

ఈ ప్రత్యేక యానిమేషన్ విభాగంలో చివరి చిత్రం అమెరికాకు చెందిన ఆంగ్ల భాషా యానిమేషన్ చిత్రం 'రే గన్'. అకాడమీ అవార్డు విజేత బ్రాడ్ బర్డ్ 2026లో ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. భవిష్యత్ నగరమైన మెట్రోపియా నేపథ్యంలో ఈ కథ సాగుతుంది. మనుషులు, గ్రహాంతరవాసులు కలిసి నివసించే ఈ నగరంలో ఆకాశమంతా ఎగిరే కార్లతో నిండి ఉంటుంది. ప్రతి వస్తువుకూ ధర ఉండే ఈ నగరం పైకి ఎంతో ఆకర్షణీయంగా కనిపించినా, అంతర్గతంగా విస్తృతమైన అవినీతి రాజ్యమేలుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో పాతకాలపు విలువలను కాపాడుకునేందుకు ప్రయత్నించే ప్రైవేట్ డిటెక్టివ్ రే గన్ అనుకోకుండా తన వృత్తి జీవితంలోనే అతిపెద్ద కేసులో చిక్కుకుంటాడు. తన వృత్తికి కాలం చెల్లిందని సమాజం భావిస్తున్నప్పటికీ, అతడు తన విలువలకు కట్టుబడి పోరాడుతుంటాడు.

రచయితగా, దర్శకుడిగా, నిర్మాతగా, గాత్ర కళాకారుడిగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన బ్రాడ్ బర్డ్ భావోద్వేగాలు, హాస్యం, యాక్షన్‌ను అద్భుతంగా మేళవించడంలో ప్రసిద్ధి చెందారు. 'ది ఇన్‌క్రెడిబుల్స్', 'రాటటూయి', 'మిషన్: ఇంపాజిబుల్ ? ఘోస్ట్ ప్రోటోకాల్' వంటి చిత్రాలతో తనదైన కథన నైపుణ్యాన్ని చాటుకున్న ఆయన, అదే ప్రత్యేకతను భవిష్యత్ సాంకేతిక ప్రపంచాన్ని పాతకాలపు డిటెక్టివ్ కథా శైలితో మేళవించిన 'రే గన్' చిత్రంలోనూ చూపించారు.

ఈ కొత్త విభాగం ద్వారా యానిమేషన్‌ను కేవలం ఒక చిత్ర నిర్మాణ ప్రక్రియగా కాకుండా మానవ ఆశలు, బలహీనతలు, భావోద్వేగాలు, మనుషుల మధ్య ఉమ్మడి అనుభూతులను ప్రతిబింబించే కళారూపంగా చూడాలని 57వ ఇఫీ 2026 ప్రేక్షకులను ఆహ్వానిస్తోంది.

ఇఫీ గురించి

1952లో ప్రారంభమైన భారత అంతర్జాతీయ చలనచిత్రోత్సవం ఆసియాలోనే అత్యంత పురాతనమైన, ప్రముఖ అంతర్జాతీయ చలనచిత్రోత్సవాల్లో ఒకటి. భారత ప్రభుత్వ సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ గోవా ప్రభుత్వం, గోవా ఎంటర్‌టైన్‌మెంట్ సొసైటీ సహకారంతో ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తోంది. ప్రపంచ సినీ రంగంలోని అత్యుత్తమ చిత్రాలను ప్రోత్సహించడంతో పాటు భారతీయ సినిమాలు, ప్రతిభకు అంతర్జాతీయ వేదిక కల్పించడం ఇఫీ ప్రధాన లక్ష్యం. ప్రతి సంవత్సరం గోవాలో నిర్వహించే ఈ చలనచిత్రోత్సవం సృజనాత్మక ఆలోచనల పరస్పర మార్పిడికి, కొత్త ప్రతిభను వెలుగులోకి తీసుకురావడానికి, సినిమా ద్వారా విభిన్న సంస్కృతుల మధ్య పరస్పర అవగాహన పెంపొందించడానికి వేదికగా నిలుస్తోంది.

అర్హులందరికీ ఇందిరమ్మ బీమా అండేలా ప్రత్యేక చర్యలు

ప్రత్యేక కౌంటర్లను పరిశీలించిన కమిషనర్ అభిషేక్ అగస్త్య

లబ్ధిదారులతో ముఖాముఖి.. దరఖాస్తుల స్వీకరణపై అధికారులకు ఆదేశాలు



ఖమ్మం, నవంబర్ 20: ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించాలనే లక్ష్యంతో ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ప్రజలకు అందాల్సిన సంక్షేమ ఫలాలు ఎలాంటి ఆటంకాలు లేకుండా చేరేలా క్షేత్రస్థాయిలో స్వయంగా పర్యవేక్షిస్తూ అధికారులను అప్రమత్తం చేస్తున్నారు. ఇందులో భాగంగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను పరిశీలించేందుకు శుక్రవారం ప్రత్యేక కౌంటర్లను సందర్శించారు. అక్కడ జరుగుతున్న దరఖాస్తుల స్వీకరణ తీరును పరిశీలించి, అధికారులతో మాట్లాడి సిబ్బంది వివరాలు, దరఖాస్తుల స్వీకరణ విధానం, లబ్ధిదారులకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు.

లబ్ధిదారులతో ముఖాముఖి.. సమస్యలపై ఆరా

దరఖాస్తుల కోసం ప్రత్యేక కౌంటర్లకు వచ్చిన ప్రజలతో కమిషనర్ నేరుగా మాట్లాడారు. వారు ఏ ప్రాంతం నుంచి వచ్చారు.. దరఖాస్తుకు అవసరమైన రేషన్ కార్డులు తీసుకువచ్చారా.. దరఖాస్తు ప్రక్రియలో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా.. అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. కౌంటర్ల వద్ద ప్రజలకు ఎదురవుతున్న సమస్య లను స్వయంగా పరిశీలిస్తూ, దరఖాస్తుదారులకు అవసరమైన సహకారం అందించాలని సిబ్బందికి సూచించారు.

అర్హులెవరూ పథకానికి దూరం కాకూడదు

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలులో అర్హుల గుర్తింపునకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కమిషనర్ అధికారులకు స్పష్టం చేశారు. దరఖాస్తు చేసుకోవడానికి వచ్చిన వారిలో రేషన్ కార్డులు కలిగిన వారి వివరాలను పరిశీలించారు. రేషన్ కార్డులు కలిగిన అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకం వర్తించేలా దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. అవగాహన, సమాచార లోపం లేదా ఇతర కారణాలతో అర్హులెవరూ ప్రభుత్వ సంక్షేమ పథకం ప్రయోజనాన్ని కోల్పోకూడదని సూచించారు.

దరఖాస్తుల స్వీకరణలో పారదర్శకత పాటించాలి

ప్రత్యేక కౌంటర్లలో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది మూర్తి బాధ్యతతో వ్యవహరించాలని అభిషేక్ అగస్త్య సూచించారు. దరఖాస్తుల స్వీకరణలో నిర్లక్ష్యానికి తావివ్వకుండా ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలించాలని తెలిపారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా కౌంటర్ల వద్దే అవసరమైన సమాచారం అందించాలని ఆదేశించారు. పథకానికి సంబంధించిన అర్హతలు, అవసరమైన పత్రాల విషయంలో ప్రజలకు స్పష్టత కల్పించాలని సూచించారు.

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులైన కుటుంబాలకు చేరినప్పుడే వాటి లక్ష్యం నెరవేరుతుందని కమిషనర్ పేర్కొన్నారు. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం విషయంలో ప్రత్యేక కౌంటర్ల ఏర్పాటు, దరఖాస్తుల స్వీకరణ, అర్హుల గుర్తింపు ప్రక్రియను స్వయంగా పరిశీలించడం ద్వారా పథకం అమలుపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను నేరుగా తెలుసుకోవడం, క్షేత్రస్థాయి పరిస్థితులను అంచనా వేయడం, సంబంధిత అధికారులకు సూచనలు చేయడం ద్వారా సంక్షేమ పథకాల అమలును పర్యవేక్షిస్తున్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రయోజనం అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ పర్యటనలో వార్డు అధికారులు, రెవెన్యూ అధికారి వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

సీఎం సభకు భారీ ఏర్పాట్లు



మహబూబ్‌నగర్, నవంబర్ 20: ఈ నెల 26న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అచ్చంపేట పర్యటన నేపథ్యంలో పట్టణంలో ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. అచ్చంపేట వై జంక్షన్ వద్ద నిర్వహించనున్న భారీ బహిరంగ సభా ప్రాంగణాన్ని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ బుధవారం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సభా వేదిక ఏర్పాటు, ముఖ్యమంత్రి హెలికాప్టర్ దిగే ప్రాంతం, వాహనాల రాకపోకల మార్గాలు, ప్రజలు కూర్చునే ప్రదేశాలను పరిశీలించారు.

మహిళలు, వృద్ధులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించడంతో పాటు మీడియా, వీఐపీలకు ప్రత్యేక గ్యాలరీలు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లు, విద్యుత్, ధ్వని వ్యవస్థ, బారికేడింగ్, సీసీ కెమెరాలు, భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని పోలీసు, రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్ శాఖల అధికారులతో చర్చించారు.

సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలి

ముఖ్యమంత్రి పర్యటన అచ్చంపేట నియోజకవర్గానికి ప్రతిష్టాత్మకమని, బహిరంగ సభకు సంబంధించి అన్ని ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా చూడాలన్నారు. నాయకులు, కార్యకర్తలు గ్రామగ్రామాన ప్రజలకు పర్యటన వివరాలను తెలియజేసి సభకు పెద్ద సంఖ్యలో తరలివచ్చేలా కృషి చేయాలని కోరారు.

ఈ పరిశీలనలో అచ్చంపేట డీఎస్పీ పల్లె శ్రీనివాసులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అడుపాల గోపాల్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రామనాథం, నాగర్‌కర్నూల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గంగాపురం రాజేందర్, మున్సిపల్ కమిషనర్ మురళి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇందిరమ్మ బీమాతో రూ.5 లక్షల భరోసా!

రేషన్ కార్డు ఉన్న అర్హులైన కుటుంబాలు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

18 నుంచి 59 ఏళ్లలోపు కుటుంబ సభ్యుల్లో ఒక్కరికే బీమా అవకాశం

ప్రీమియం చెల్లించేది ప్రభుత్వమే: జడ్పీ సీఈవో చందర్ నాయక్

నిజామాబాద్, సెప్టెంబర్ 20: రేషన్ కార్డు ఉన్న అర్హులైన ప్రతి కుటుంబం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కామారెడ్డి జిల్లా జడ్పీ సీఈవో, జుక్కల్ మండల ప్రత్యేక అధికారి చందర్ నాయక్ సూచించారు. శుక్రవారం జుక్కల్ మండలంలోని బస్వాపూర్ గ్రామంలో సర్పంచ్ వెంకటరమణ, సురేష్ గుండాతో కలిసి ఆయన ఈ పథకం నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చందర్ నాయక్ మాట్లాడుతూ.. ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. కుటుంబాన్ని పోషించే వ్యక్తి మరణిస్తే ఆ కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా అందుతుందని తెలిపారు. ఈ బీమా ప్రీమియాన్ని కూడా ప్రభుత్వమే చెల్లిస్తుందని వివరించారు.

18 నుంచి 59 ఏళ్ల వయసు కలిగిన కుటుంబ సభ్యుల్లో ఒక్కరికి మాత్రమే ఈ బీమా వర్తిస్తుందని, దరఖాస్తులో నామినీ పేరును కూడా నమోదు చేయాల్సి ఉంటుందని చెప్పారు. జుక్కల్ మండలంలోని అర్హులైన ప్రతి కుటుంబం ఈ బీమా సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు. మండలంలోని ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో దశలవారీగా బీమా పథకం పేర్ల నమోదు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జడ్పీ సీఈవో తెలిపారు.

ఎండు గంజాయి పట్టివేత

ముగ్గురు యువకుల అరెస్టు

61.47 గ్రాముల గంజాయి, మూడు సెల్‌ఫోన్లు, ద్విచక్ర వాహనం స్వాధీనం–సీఐ సుధాకర్‌రెడ్డి



వరంగల్, నవంబర్ 20: అక్రమంగా తరలిస్తున్న ఎండు గంజాయిని పట్టుకుని, ముగ్గురు నిందితులను అరెస్ట చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఈ కేసు వివరాలను శుక్రవారం సీఐ కార్యాలయంలో విలేకరులకు వెల్లడించారు. గురువారం పోలీసులు శాయంపేట బొడ్రాయి సెంటర్ వద్ద పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఈ ఘటన వెలుగులోకి వచ్చిందన్నారు. ప్రగతి సింగారం గ్రామానికి చెందిన మోరే శివాజీ, పశ్చిమ బెంగాల్‌కు చెందిన షేక్ అబ్బాస్, ఒడిశాకు చెందిన రాకేష్ రాయ్ నుంచి గంజాయిని తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కువ ధరకు విక్రయిస్తున్నట్లు గుర్తించామని వివరించారు. ఈ క్రమంలో శివాజీ శాయంపేటకు చెందిన ఓ మైనర్ బాలుడికి గంజాయి విక్రయిస్తుండగా పోలీసులు పట్టుకున్నట్లు తెలిపారు. నిందితుల నుంచి 61.47 గ్రాముల ఎండు గంజాయి, మూడు సెల్‌ఫోన్లు, ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకుని, వారిని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ పేర్కొన్నారు. గంజాయి అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా డ్రగ్స్, గంజాయి రవాణా చేసినా, వినియోగించినా పోలీసు లకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్సై పరమేశ్వర్, దామెర ఎస్సై వీరభద్రరావు, పోలీసులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల ఇందిరమ్మ బీమా భరోసా

వరంగల్, నవంబర్ 20: రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు ఆపద సమయంలో అండగా నిలవాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన రూ.5 లక్షల ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని స్టేషన్ ఘన్‌పూర్ మున్సిపాలిటీ కార్యాలయంలో శుక్రవారం మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్‌కుమార్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పథకం అమలు, అర్హుల నమోదు ప్రక్రియకు సం బంధించిన వివరాలను అధికారు లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ.. పేద, మధ్యతర గతి కుటుంబా లకు ఆర్థిక భద్రత కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. కుటుంబ పెద్దకు అను కోని ప్రమాదం లేదా మరణం సంభవించినప్పుడు ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురికాకుం డా రూ.5 లక్షల బీమా వరిహారం అండగా నిలుస్తుందని పేర్కొన్నారు.



“శబ్దానికి శాశ్వత జీవం: థామస్ ఎడిసన్ ఫోనోగ్రాఫ్ విప్లవం”

1877 నవంబర్ 21: మాటలకు శాశ్వత జీవం ఇచ్చిన ఎడిసన్ ఫోనోగ్రాఫ్ విప్లవం

1877 నవంబర్ ఇరవై ఒక్కటో తేదీ మానవ విజ్ఞాన చరిత్రలో ఒక అద్భుతమైన మలుపును తెచ్చింది. ఆ రోజు థామస్ అల్వా ఎడిసన్ తన ఫోనోగ్రాఫ్ ఆవిష్కరణను ప్రకటించాడు. అప్పటి వరకు మనిషి మాట్లాడే మాట, పాడే పాట, వాయించే సంగీతం?వాటి ధ్వని గాలిలో అలుముకుని మరుగునపడే క్షణిక అనుభూతి మాత్రమే. శబ్దాన్ని ఏదైనా వస్తువులో బంధించి, తిరిగి వినిపించడం అసాధ్యమని భావించిన దశలో ఎడిసన్ చేసిన ఈ ప్రయోగం మానవ మేధస్సు సరిహద్దులను తిరగరాసింది. శబ్దం గాలి తరంగాల రూపంలో కదులుతుంటే, ఆ తరంగాలు ఏదైనా పలకను కంపింప జేస్తాయని ఎడిసన్ గ్రహించాడు. ఆ కంపనం సూదిపై పడితే, సూది ఏదైనా మృదువైన లోహ పూతపై చిన్న గీతలను గీస్తుంది. ఈ గీతలే శబ్దపు గుర్తులు. ఇక అదే సూది ఆ గీతలను తిరిగి అనుసరిస్తే, మొదట వచ్చిన కంపనం మళ్లీ ఉత్పత్తి అవుతుంది. అలా అనలు శబ్దమే తిరిగి వినిపిస్తుంది. ఈ సరళమైన కాని విప్లవాత్మక సూత్రాన్ని ఆధారంగా తీసుకుని ఎడిసన్ ఫోనోగ్రాఫ్‌ను రూపుదిద్దాడు. టిన్-ఫాయిల్‌తో చుట్టిన సిలిండర్, దానిపై ఒక సూది, శబ్దాన్ని స్వీకరించే చిన్న డైఫ్రాగ్మ్?ఇంత చిన్న యాంత్రిక వ్యవస్థలో మానవ స్వరాన్ని బంధించడమే ఆయన అద్భుతం. తన తొలి రికార్డింగ్‌గా “ఓజీతీఎ ఊజీట జీ ఒతిబిబిశ్రీవ ఒజీఎఎ” అని చదివి, తర్వాత అదే తన పరికరం నుండి తిరిగి వినిపించినప్పుడు ప్రయోగశాలలో ఉన్న శాస్త్రవేత్తలు, సహాయకులు ఉలిక్కి పడ్డారు. శబ్దానికి చరిత్ర ఇచ్చిన క్షణం అదే. ప్రపంచం దానిని ఒక మంత్రదండం లాంటి ఆవిష్కరణగా చూసింది. శబ్దం ఇక క్షణికం కాదు?అమరమైనది అయింది.

ఫోనోగ్రాఫ్‌తో కలిగిన ప్రభావం అపరిమితం. సంగీత ప్రపంచం కొత్త దశలోకి ప్రవేశించింది. అప్పటి వరకు సంగీతం ప్రత్యక్షంగా వినడం మాత్రమే సాధ్యం; కాని ఈ ఆవిష్కరణతో పాటలు, స్వరాలూ, కళాకారుల గాత్రాలూ కాలాన్ని దాటి భవిష్యత్ తరాలకు చేరే మార్గం తెరుచుకుంది. ఫోనోగ్రాఫ్ సూత్రం తర్వాత గ్రామోఫోన్ రికార్డులు, వినైల్ ప్లేట్లు, మాగ్నెటిక్ టేపులు, చివరకు డిజిటల్ శబ్ద సాంకేతికత వరకూ ఒక శ్రేణిగా అభివృద్ధి చెందింది. నేటి సంగీత పరిశ్రమ, రేడియో ప్రసారాలు, ఆడియో పుస్తకాలు, సినిమా దబ్బింగ్ వ్యవస్థ..ఇవన్నీ ఫోనోగ్రాఫ్ అనే తొలి ఇటుకపై నిర్మించిన భవనం. సామాజికంగా కూడా దీని ప్రభావం విశాలం. రాజకీయ నాయకుల ప్రసంగాలు, శాస్త్రవేత్తల ఉపన్యాసాలు, మహోన్నత కళాకారుల స్వరాలు, పురాణ గాయకుల గానములు?అన్నీ రికార్డింగ్ రూపంలో భద్రపడడం వల్ల చరిత్ర మరింత సజీవమైంది. విద్యా రంగంలో ఉపన్యాసాలు, పరిశోధనల్లో ప్రయోగ ధ్వనులు, న్యాయ వరిశోధనల్లో ప్రమాణ శబ్దాల నిక్షేపం..అన్నింటికీ ఫోనోగ్రాఫ్ సూత్రం ఆధారం. ప్రపంచ సంస్కృతిలో ఎన్నో తరాలు వినిపించేలా ఎవరి స్వరాన్నైనా సంరక్షించడం, కాలాన్ని అతికించుకుని గళాన్ని భవిష్యత్తుకు బదిలీ చేయడం అనే భావన ఈ ఆవిష్కరణ వల్లే సాధ్యమైంది.

ఎడిసన్ చేసిన ఈ ఆవిష్కరణ కేవలం ఒక సాధనాన్ని సృష్టించడం కాదు; మానవ భావోద్వేగాన్ని, మాటను, సంగీతాన్ని కాలంతో పోరాడే శాశ్వత పాత్రలో నిలబెట్టడం. పరిశ్రమ విప్లవం ముగింపు దశలో, విజ్ఞాన శాస్త్రం ఉద్భుతమైన కాలంలో ఈ ఫోనోగ్రాఫ్ ప్రపంచానికి కొత్త ఇంద్రియాన్ని ఇచ్చింది?శబ్ద సంరక్షణ అనే ఇంద్రియాన్ని. నేడు మనం వినే ప్రతి పాట, ప్రతి ప్రసంగం, ప్రతి శబ్ద రికార్డింగ్ వెనక ఈ ఒకే ఆవిష్కరణ నిలబడి ఉందని గుర్తిస్తే ఎడిసన్ ప్రతిభ ఎంత మహత్తరమో తెలుస్తుంది. 1877 నవంబర్ 21న జరిగిన ఆ ప్రకటన ప్రపంచాన్ని కొత్త శబ్దయుగం వైపు నడిపిన తీర్మానమైన రోజు. శబ్దాన్ని కేవలం వినడమే కాక, దాన్ని నిలిపి పెట్టి తిరిగి వినగలుగుతున్నామంటే, అది ఫోనోగ్రాఫ్ అనే ఆ మహోన్నత ఆవిష్కరణ వల్లే. శాస్త్రం, సాంకేతికత, సంస్కృతి..ఇవన్నింటి మధ్య దారిని కలిపిన అద్భుత సేతుసమం ఫోనోగ్రాఫ్. మానవ చరిత్రలో శబ్దం శాశ్వతమై నిలిచిన ఘట్టం..అదే ఎడిసన్ ఫోనోగ్రాఫ్ జననం.



-రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494

నితిన్ నబిన్ రాకతో కరీంనగర్‌లో మహా పాదయాత్రకు సన్నాహాలు

– లక్ష మందితో యాత్ర నిర్వహణకు బీజేపీ నేతల ఏర్పాట్లు

కరీంనగర్, నవంబర్ 20: (నేటినిజం ప్రతినిధి) బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ ఈ నెల 23న తొలిసారి కరీంనగర్‌కు రానున్నారు. ఈ సందర్భంగా ‘ప్రజాస్వామ్యాన్ని రక్షిద్దాం.. అరాచకత్వాన్ని పాతరేద్దాం’ నినాదంతో భారీ మహా పాదయాత్ర నిర్వహించేందుకు పార్టీ నాయకత్వం ఏర్పాట్లు చేస్తోంది.

మధ్యాహ్నం 12 గంటలకు వైశ్యా భవన్ నుంచి ప్రారంభమయ్యే యాత్ర టవర్ సర్కిల్, శాస్త్రి రోడ్డు మీదుగా కమాన్ వరకు కొనసాగనుంది. ఇందులో కేంద్ర మంత్రి బండి సంజయ్, రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావు, పార్టీ రాష్ట్ర ఇన్‌ఛార్జి సునీల్ బన్సల్, రేఖాశర్మ, అభయ్ పాటిల్ పాల్గొననున్నారు. లక్ష మందిని సమీకరించే లక్ష్యంతో బండి సంజయ్ పార్టీ నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. ‘సర్’ అంశంపై విపక్షాలు రాజ్యాంగ సంస్థలపై చేస్తున్న ప్రచారానికి ప్రజలకు వాస్తవాలు వివరించడమే యాత్ర ఉద్దేశమని బీజేపీ నేతలు పేర్కొన్నారు.

ఇందిరమ్మ బీమాతో కుటుంబాలకు ఆర్థిక భరోసా

18 నుంచి 59 ఏళ్లలోపు వారికి రూ.5 లక్షల జీవిత బీమా.. -విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



రాజన్న సిరిసిల్ల, నవంబర్ 20:(నేటినిజం ప్రతినిధి): కుటుంబ పెద్దను కోల్పోయిన నిరుపేద కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లో పడకుండా రూ.5 లక్షల జీవిత బీమా భరోసా కల్పించడమే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం లక్ష్యమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం వేములవాడలోని నాలుగో వార్డులో కలెక్టర్ గరిమ అగ్రవాల్‌తో కలిసి పథకం దరఖాస్తుల స్వీకరణను ప్రారంభించారు. 18 నుంచి 59 ఏళ్ల వయసున్న వారు అర్హులని, కుటుంబంలో బీమా పొందే ప్రధాన సభ్యుడిని వారే ఎంపిక చేసుకోవచ్చని తెలిపారు. ఆధార్, రేషన్ కార్డు, ఫోన్ నంబరుతో ప్రత్యేక కేంద్రాల్లో నమోదు చేసుకోవాలని సూచించారు. డిసెంబర్ 19 వరకు జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీల్లో శిబిరాలు కొనసాగుతాయని కలెక్టర్ వెల్లడించారు. ఈ సందర్భంగా పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరించారు.


ఆహ్వానం

తెలంగాణ అభ్యుదయ రచయితల సంఘం

తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ

జాతీయ సంగీత కళాకారుల సంఘం

సంయుక్త ఆధ్వర్యంలో



డా॥ రాపోలు సుదర్శన్ రచించిన

అజరామర జయజయహే గీతామృతం

పుస్తక ఆవిష్కరణ & గౌ॥శ్రీ మోతుకూరు నరహరి గారికి అంకితోత్సవం

కీ॥శే॥ప్రజాకవి అందెశ్రీగారిపై క్యాలెండర్-2027 ఆవిష్కరణ

తేది: 23.11.2026, సోమవారం, సా॥ 6.00 గం.లకు

వేదిక: రవీంద్రభారతి సమావేశ మందిరం(మొదటి అంతస్తు)

సభాధ్యక్షులు:
డా. నాళేశ్వరం శంకరం, అధ్యక్షులు, తెలంగాణ రచయితల సంఘం

ముఖ్య అతిథి & ఆవిష్కర్త:
డా. ఏనుగు నరసింహారెడ్డి, ఐఎఎస్, సంచాలకులు, తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ

గౌరవ అతిథి:
డా.రియాజ్, ఛైర్మెన్, తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్

విశిష్ట అతిథి:
శ్రీ వేల్పుల నారాయణ, కార్యదర్శి, అఖిల భారత అభ్యుదయ రచయితల సంఘం

ఆత్మీయ అతిథి:
వాక్కులమ్మ, అందెశ్రీ గారి కూతురు

పుస్తక పరిచయం:
డా. తిరునగరి శ్రీనివాస్, ప్రముఖ కవి, సాహిత్య విమర్శకులు

సహృదయులందరికీ ఇదే మా ఆహ్వానం

డా. పల్లేరు వీరస్వామి
అధ్యక్షులు, తెలంగాణ అరసం
సెల్: 9441602605

శ్రీ ఎల్.వి.చెన్నారావు
అధ్యక్షులు, జాతీయ సంగీత కళాకారుల సంఘం
సెల్: 9849245137

రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఆల్ఫోర్స్ విద్యార్థి ఎంపిక


క్రీడలు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయి– డాక్టర్ నరేందర్ రెడ్డి



కరీంనగర్, నవంబర్ 20: (నేటినిజం ప్రతినిధి) క్రీడలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, పోటీతత్వాన్ని పెంపొందించడంతోపాటు శారీరక, మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు.

కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ బాలుర రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలకు చెందిన ఎం.రుతిక్ రెడ్డి 70వ ఎస్‌జీఎఫ్ అండర్-19 జిల్లా స్థాయి హాకీ పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ నెల 21న రంగారెడ్డి జిల్లాలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్న సందర్భంగా కళాశాలలో ప్రత్యేక సమావేశం నిర్వహించి విద్యార్థిని అభినందించారు. క్రీడలతో పాటు చదువులోనూ రాణించాలని, జాతీయస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ వద్ద ఇందిరమ్మ బీమా పథకం ప్రారంభం



రాజన్న సిరిసిల్ల, నవంబర్ 20:(నేటినిజం ప్రతినిధి): ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ ఊరడీ సునీత రాజిరెడ్డి అధ్యక్షతన ప్రారంభించారు. ఈ సందర్భంగా అర్హులైన కుటుంబాలు పథకంలో నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ బెజగం మహేష్, వార్డు సభ్యులు తునికి స్వరూప నరేష్, ఎరుకల రజిత కిషన్, అలిపిరి సురేష్ రెడ్డి, తాడేం లతా శ్రీనివాస్, వంకాయల మహేశ్వర్, పంచాయతీ కార్యదర్శి మనీషా, సింగిల్ విండో డైరెక్టర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఆర్థిక కష్టాల్లో ఉన్న కళాశాలకు కవిత చేయూత

శాతవాహన యూనివర్సిటీకి రూ.1.30 లక్షల ఫీజు బకాయిల చెల్లింపు



రాజన్న సిరిసిల్ల, నవంబర్ 20:(నేటినిజం ప్రతినిధి): గ్రామీణ ప్రాంత పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత విద్య అందిస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల మనుగడకు ఎదురైన ఆర్థిక ఇబ్బందుల పరిష్కారానికి ఎమ్మెల్సీ, టీఆర్ఎస్ అధినేత్రి కల్వకుంట్ల కవిత ముందుకొచ్చారు. శాతవాహన యూనివర్సిటీకి కళాశాల చెల్లించాల్సిన రూ.1,30,800 ఫీజు బకాయిలను ఆమె తనవంతు సహాయంగా చెల్లించారు. కళాశాల పరిరక్షణ సభ్యుడు రంజిత్ ఈ సమస్యను టీఆర్ఎస్ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌ఛార్జి మజీద్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన కవితకు వివరించారు. స్పందించిన కవిత ఆర్థిక సహాయం అందించడంతో కళాశాలకు ఊరట లభించింది. ఈ సహకారంపై ప్రిన్సిపాల్ శంకర్, అధ్యాపకులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు టీఆర్ఎస్ నాయకులు, కళాశాల పరిరక్షణ సభ్యులు పాల్గొన్నారు.

కొండగట్టుకు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్

చందనోత్సవంలో పాల్గొన్న స్పీకర్.. మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ హాజరు

కరీంనగర్, నవంబర్ 20:చొప్పదండి నియోజకవర్గ పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న స్వామివారి చందనోత్సవం, పశు సంప్రోక్షణ, నిజరూప దర్శన మహోత్సవ వేడుకలకు తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ హాజరయ్యారు. శుక్రవారం ఆలయానికి విచ్చేసిన స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఎల్లమ్మ కార్పొరేషన్ చైర్మన్, వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నరసింగరావులకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన జిల్లా, మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

ముదిరాజ్ సంఘంలో ఇందిరమ్మ బీమా నమోదు ప్రారంభం



రాజన్న సిరిసిల్ల, నవంబర్ 20:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని ముదిరాజ్ స్ట్రీట్‌లో ఉన్న ముదిరాజ్ సంఘం భవనంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం దరఖాస్తుల స్వీకరణను 20వ వార్డు కౌన్సిలర్ కుమ్మరి శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలకు పథకంపై అవగాహన కల్పించి, అర్హులైన కుటుంబాలు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వార్డు ప్రజలు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

ఒడిశా కనిహా థర్మల్ ప్లాంట్‌కు నైనీ బొగ్గు!

కరీంనగర్, నవంబర్ 20: ఒడిశాలోని ఎన్టీపీసీ కనిహా థర్మల్ విద్యుత్ ప్లాంట్‌కు బొగ్గు సరఫరా చేసేందుకు సింగరేణి సంస్థ సంసిద్ధత వ్యక్తం చేసింది. నైనీ బొగ్గు బ్లాక్ నుంచి బొగ్గు అందించేందుకు అంగీకారం తెలిపింది. తెలంగాణ రాష్ట్రానికి సరఫరా చేసిన తర్వాత మిగిలే బొగ్గును స్థానిక పరిశ్రమలతో పాటు కనిహా థర్మల్ విద్యుత్ ప్లాంట్‌కు అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించింది. ఈ అంశంపై సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి న్యూఢిల్లీలో ఎన్టీపీసీ చైర్మన్, ఎండీ గురుదీప్ సింగ్‌తో సమావేశమయ్యారు. ఈ భేటీలో సింగరేణి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్‌మెంట్) బి. వెంకన్న, జనరల్ మేనేజర్ (కోఆర్డినేషన్, మార్కెటింగ్) టి. శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి నైనీ బొగ్గు బ్లాక్‌లో జరుగుతున్న ఉత్పత్తి వివరాలను తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలంగాణకు ప్రథమ ప్రాధాన్యతనిస్తూ యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రానికి నైనీ బొగ్గులో అధిక భాగాన్ని సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. మిగిలిన బొగ్గును స్థానిక పరిశ్రమలకు అందిస్తున్నట్లు వివరించారు. ఎన్టీపీసీతో ఇప్పటికే ఉన్న బొగ్గు సరఫరా ఒప్పందాలకు అనుబంధంగా ఒడిశాలోని కనిహా థర్మల్ విద్యుత్ ప్లాంట్‌కు కూడా బొగ్గు సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు.

సింగరేణి సంస్థ తెలంగాణలోని ఎన్టీపీసీ ప్లాంట్లతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక తదితర రాష్ట్రాల్లోని ఆ సంస్థకు చెందిన విద్యుత్ కేంద్రాలకు ఒప్పందాల ప్రకారం దశాబ్దాలుగా బొగ్గు సరఫరా చేస్తోందని సీఎండీ వివరించారు.

సింగరేణి ఉత్పత్తి చేస్తున్న బొగ్గులో తెలంగాణ తర్వాత అధిక శాతాన్ని ఎన్టీపీసీ ప్లాంట్లకే అందిస్తున్నట్లు తెలిపారు. ఒడిశాలోని నైనీ బొగ్గు బ్లాక్ నుంచి వచ్చే ఏడాది నుంచి ఏటా 10 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి కానుందని చెప్పారు. నాలుగు దశాబ్దాల పాటు ఈ బ్లాక్ నుంచి బొగ్గు ఉత్పత్తి జరగనుందని వివరించారు. ఈ నేపథ్యంలో కనిహా థర్మల్ ప్లాంట్‌కు దీర్ఘకాలిక ఒప్పందం ద్వారా బొగ్గు సరఫరా చేసేందుకు సింగరేణి సిద్ధంగా ఉందని తెలిపారు.

సింగరేణి ప్రతిపాదనపై ఎన్టీపీసీ చైర్మన్, ఎండీ గురుదీప్ సింగ్ సానుకూలంగా స్పందించారు. తమ ప్లాంట్‌కు అవసరమైన బొగ్గును ప్రస్తుతం ఇతర ప్రభుత్వ బొగ్గు సంస్థల ద్వారా పొందుతున్నట్లు తెలిపారు. నైనీ బొగ్గు బ్లాక్ తమ ప్లాంట్‌కు సమీపంలోనే ఉన్నందున అక్కడి నుంచి కూడా బొగ్గు తీసుకునే అవకాశాలను పరిశీలిస్తామని పేర్కొన్నారు.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar,Hyderabad-500020. Telangana.'Editor: **BAISA DEVADAS.**
RNI No.52865/93.
E-mail :netinijam93@gmail.com.